మంగళవారం 3, డిసెంబర్ 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## విజయవాడ, విశాఖ మెట్రోకు పచ్చజెండా

- తొలిదశ డీపీఆర్‌లకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం

8

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో భారీగా డాక్టర్ల పోస్టుల భర్తీ

7

- నోటిఫికేషన్లు విడుదల



## 'రైస్ స్మగ్లింగ్'పై సమగ్ర విచారణ

ముఖ్యమంత్రితో ఉప ముఖ్యమంత్రి భేటీ

- కాకినాడ పోర్టు పరిస్థితిని వివరించిన వైనం
- చర్యలకు ఆదేశించాలంటూ పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి

2

## సచివాలయాల పునర్వ్యవస్థీకరణ

- క్షేత్రస్థాయి పనితీరుపై దృష్టిపెట్టిన ప్రభుత్వం
- సమర్థ సేవలందించేలా తీర్చిదిద్దాలని కసరత్తు
- తొలి సమావేశంలో వివరాలు సేకరించిన సీఎం

2

## పంట నష్టాలు లెక్కలేయండి

- 'ఫెంగల్' పరిస్థితిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- తాజా పరిస్థితులను నివేదించిన అధికారులు
- ఎన్యూమరేషన్ పూర్తి చేయాలన్న ముఖ్యమంత్రి
- వర్షాలు తగ్గేవరకూ అప్రమత్తం: సీఎం ఆదేశాలు

3

## సాక్షి ఎడిటర్ వర్ధెల్లి మురళి అబద్ధాల కుతంత్రం -4

3

- దోపిడీ వ్యక్తిత్వం తనను తానే దహించుకుంటుంది

# రూ.11,467 కోట్లతో రాజధాని పనులు



- అమరావతి పనులకు టెండర్లు పిలిచేందుకు సీఆర్డీఏ ఓకే
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన 41వ సీఆర్డీఏ అథారిటీ భేటీ
- భవనాలు, రోడ్లు, మౌలిక వసతులు చేపట్టేందుకు అనుమతులు
- హామీ ఇచ్చిన విధంగా మూడేళ్లలో అమరావతి పూర్తి
- నిర్ణయాలను మీడియాకు వెల్లడించిన మంత్రి నారాయణ

5



## ఉత్సాహం.. ప్రోత్సాహం!!

- 'డే విత్ సీబీఎన్'లో సీఎంను కలిసిన ఎన్ఆర్ఐ నవీన్
- పార్టీ ఎంపికతో ఇంటికి ఆహ్వానించిన సీఎం చంద్రబాబు
- సార్వత్రిక ఎన్నికలలో పార్టీకి విస్తృత సేవలందించిన సైనికుడు
- తెదేపా గెలుపు కాంక్షిస్తూ స్వీడన్ నుంచి వచ్చిన వైనం
- సీఎంకు దగ్గరగావున్న క్షణాలు.. మర్చిపోలేను: నవీన్

2



తీసుకున్న అప్పు తీర్చమంటే..

## ఎంపీ వైఎస్ అవినాష్ పేరు చెప్పి బెదిరిస్తున్నారు

- పేద రైతుల భూములు ఆక్రమించి ఇంజనీరింగ్ కాలేజీ నిర్మించారు
- సౌదీలో అక్రమ నిర్బంధం, నా భర్తను స్వదేశానికి రప్పించండి
- మంత్రి లోకేష్ 48వ రోజు ప్రజాదర్బార్‌లో ప్రజల విన్నపాలు
- సమస్యలు పరిష్కరించి అండగా ఉంటామని మంత్రి భరోసా

4

## 61 లక్షలు దాటినా.. తగ్గని జోరు

- దూసుకెళుతున్న టీడీపీ సభ్యత్వ నమోదు
- ప్రాంతీయ పార్టీల చరిత్రలో శిఖరస్థాయి
- ఆటుపోట్లు, సంక్షోభాలను తట్టుకున్న పోరాట పటిమ
- అన్నింటా తెలుగువారు ముందుండాలనేదే ఏకైక అజెండా



5

## వ్యవస్థీకృత నేరంగా రేషన్ బియ్యం అక్రమ రవాణా



- పోర్టుల నుంచి అక్రమ రవాణాపై ఉక్కుపాదం
- కాకినాడ పోర్టులో ఐదు గోడౌన్లలో సార్టెక్స్ మిషన్ల ఏర్పాటుపై విచారణ
- చీఫ్ సెక్యూరిటీ అధికారి నియామకంతో పోర్టులో భద్రత మరింత కట్టుదిట్టం
- మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయాలు
- పోలీస్, రవాణా, సివిల్ సప్లయిస్, మారిటైమ్ బోర్డు అధికారులతో సమీక్ష

3

## ఉద్యోగం పేరుతో రూ.7 లక్షలకు టోకరా




- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుడి ఫిర్యాదు
- భూ కబ్జాలు, సమస్యలపై క్యూ కట్టిన అర్జీదారులు

- వివరాలు 6లో..

## మద్యం అమ్మకాల్లో అక్రమాలపై కొరడా

- ఎంఆర్పీ ఉల్లంఘనలకు రూ.5 లక్షల జరిమానా
- రెండోసారి అదే తప్పు చేస్తే లైసెన్స్ రద్దు
- బెల్టుషాపులకూ ఇవే నిబంధనలు



- వివరాలు 6లో..

## ఇంత జాప్యం ఎందుకు?

- జగన్ అక్రమాస్తుల కేసుల పూర్తి వివరాలివ్వండి
- సీబీఐ, ఈడీకి సుప్రీంకోర్టు ఆదేశం
- పెండింగ్‌లో ఉన్న డిశ్చార్జ్, వాయిదా పిటిషన్ల వివరాలు పట్టిక రూపంలో ఇవ్వాలి
- విచారణ ఈ నెల 13కు వాయిదా

- వివరాలు 7లో..

# సచివాలయాల పునర్వ్యవస్థీకరణ

- క్షేత్రస్థాయి పనితీరుపై దృష్టిపెట్టిన ప్రభుత్వం
- సమర్థ సేవలందించేలా తీర్చిదిద్దాలని కసరత్తు
- తొలి సమావేశంలో వివరాలు సేకరించిన సీఎం



అమరావతి (చైతన్య రథం): ఐదేళ్ల జగన్ పాలనలో భ్రష్టుపట్టిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చేందుకు కూటమి ప్రభుత్వం సన్నాహాలు మొదలు పెట్టింది. వ్యవస్థను అర్ధవంతంగా తీర్చిదిద్దడమే కాదు, బలోపేతం చేసి ప్రజలకు ఉపయుక్తంగా నిలపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం జీఎస్‌డబ్ల్యూఎస్‌పై తన నివాసంలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. అటు గ్రామాల్లోనూ, ఇటు పట్టణ, నగర ప్రాంతాల్లోనూ సచివాలయాలు ప్రజలకు మరింత చేరువై, ఏవిధంగా మెరుగైన సేవలు అందించాలనే దానిపైన ముఖ్యమంత్రి సుదీర్ఘంగా చర్చించారు. సచివాలయ వ్యవస్థ పునర్వ్యవస్థీకరణ ప్రధాన అజెండాగా జరిగిన తొలి సమావేశంలో వ్యవస్థ పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ వ్యవస్థ ద్వారా అత్యుత్తమ ప్రజాసేవలు అందించడంతోపాటు సచివాలయ ఉద్యోగులకు కూడా ఒక క్రమబద్ధమైన ఉద్యోగ బాధ్యతలు కల్పించి వ్యవస్థను సమర్థంగా ఉపయోగించుకునే అంశంపై చర్చించారు. మానవ వనరులను సక్రమంగా వినియోగించుకోవడంతో పాటు.. ఉద్యోగుల అవసరాలు, సౌకర్యాలపైనా చర్చించారు. సచివాలయ ఉద్యోగుల్లో కొందరికి ఎక్కువ పని, మరికొందరికి తక్కువ పని ఉండటం సరికాదని.. అందరికీ సమాన పని బాధ్యత ఉండేలా చూడాలనే ఆలోచనపై అభిప్రాయాలు తీసుకున్నారు. ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా ఉద్యోగుల సర్దుబాటు, శిక్షణ ఇవ్వాలని సమావేశంలో చర్చించారు.

### పంచాయతీలు ఎక్కువ - సచివాలయాలు తక్కువ

ప్రస్తుతం రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు 13,291 ఉండగా, గ్రామ సచివాలయాలు 11,162 మాత్రమే ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 15,004 గ్రామ, వార్డు సచివాలయాలు ఉండగా వీటిలో 1,19,803మంది ఉద్యోగులను నేరుగా నియమించారు. ఇతర విభాగాల వారిని కూడా కలుపుకుంటే 1,27,175 మంది గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. వీరిలో గ్రామ సచివాలయాల్లో 95,533 మంది, వార్డు సచివాలయాల్లో 31,592 మంది ఉన్నారు. వీరిలో 18నుంచి 27 ఏళ్ల వయసున్న ఉద్యోగులు 50,284(39.54శాతం) మంది, 28నుంచి 37ఏళ్ల వయసున్న ఉద్యోగులు 54,774 (43.07శాతం) మంది ఉన్నారు. సచివాలయ ఉద్యోగుల్లో పీజీ, పీహెచ్‌డీ, ఇంజినీరింగ్, వైద్య విద్య చదివిన వాళ్లున్నారు. పీజీ,ఆపైన చదివిన ఉద్యోగులు 14శాతం, వృత్తివిద్యా కోర్సులు చదివిన వాళ్లు 31శాతం ఉన్నారు. యువత అధికంగా ఉండే ఈ వ్యవస్థను ఏవిధంగా వినియోగించుకోవాలనే అంశంపై సమావేశంలో చర్చించారు. మొదటి సమావేశంలో వ్యవస్థ పనితీరుతో పాటు పలు అంశాలపై చర్చించారు. రానున్న రోజుల్లో మరింత కసరత్తు జరిపి ప్రభుత్వం ఈ విభాగంపై ముందడుగు వేయనుంది.

# 'రైస్ స్మగ్లింగ్'పై సమగ్ర విచారణ

**ముఖ్యమంత్రితో ఉప ముఖ్యమంత్రి భేటీ**



- కాకినాడ పోర్టు పరిస్థితిని వివరించిన వైనం
- చర్యలకు ఆదేశించాలంటూ పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి

అమరావతి (చైతన్య రథం): కాకినాడ పోర్టు కేంద్రంగా జరుగుతున్న బియ్యం అక్రమ రవాణాపై సమగ్ర విచారణకు ఆదేశించాలని సీఎం చంద్రబాబును ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కోరారు. రాష్ట్రంలో గత పదేళ్లలో బియ్యం మాఫియా చెలరేగిపోయిందని, దేశ భద్రతకు సైతం ముప్పు వాటిల్లేలా స్మగ్లింగ్ సాగిందని ఆయనకు వివరించారు. ఉండవల్లిలోని సీఎం నివాసంలో సుమారు రెండు గంటలపాటు పవన్ భేటీ అయ్యారు. కాకినాడ కేంద్రంగా విదేశాలకు బియ్యం అక్రమ రవాణా అంశంపై ప్రధానంగా చర్చించారు. చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు ఒక పెద్ద నెట్ వర్క్ ఏర్పాటు చేసి కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని అన్నారు.

గత మూడేళ్లలో ఒక్క కాకినాడ పోర్టునుంచే రూ.48,537 కోట్ల విలువ చేసే బియ్యం ఎగుమతి కావడం మాఫియా విపరీత ధోరణికి నిదర్శనంగా పేర్కొన్నారు. రేషన్ మాఫియాకు కళ్లెంవేసే దిశగా కఠిన నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశాడు. గత ఐదేళ్లలో కాకినాడ పోర్టులోకి ఎవరినీ అనుమతించలేదని, తన పర్యటన సమయంలోనూ ఇబ్బందులు ఎదురయ్యాయని తెలిపారు. ఆఫ్రికా దేశాలకు బియ్యం ఎగుమతులుచేసి రూ.కోట్లు కూడబెడుతున్నారని, రాష్ట్రంలో ఏ పోర్టులో జరగని విధంగా కాకినాడ పోర్టులోనే గత ప్రభుత్వ హయాంలో బియ్యం ఎగుమతి జరిగిందన్నారు. సమగ్ర విచారణ ద్వారా వాస్తవాలు బయటకు తీసుకురావాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. అమరావతిలో చేపట్టబోయే అభివృద్ధి పనులపైనా ఇద్దరు నేతలు చర్చించినట్లు తెలుస్తోంది. తాజా రాజకీయ పరిణామాలతోపాటు ఢిల్లీ పరిణామాలపైనా, నామినేటెడ్ పదవుల నాలుగో జాబితా విడుదలపైనా నేతలు చర్చించినట్టు సమాచారం.



# ఉత్సాహం.. ప్రోత్సాహం!!



- 'డే విత్ సీజీఎన్'లో సీఎంను కలిసిన ఎన్ఆర్ఐ నవీన్
- పార్టీ ఎంపికతో ఇంటికి ఆహ్వానించిన సీఎం చంద్రబాబు
- సార్వత్రిక ఎన్నికలలో పార్టీకి విస్తృత సేవలందించిన సైనికుడు
- తెదేపా గెలుపు కాంక్షిస్తూ స్వీడన్ నుంచి వచ్చిన వైనం
- సీఎంకు దగ్గరగావున్న క్షణాలు.. మర్చిపోలేను: నవీన్

అమరావతి (చైతన్య రథం): సార్వత్రిక ఎన్నికల్లో పార్టీకి అత్యుత్తమ సేవలందించిన శ్రేణులు ముఖ్యమంత్రితో ఒక రోజంతా ఉండే అవకాశాన్ని పార్టీ కల్పించింది. ఈ కాన్సెప్ట్‌తో రూపొందించిన 'డే విత్ సీబీఎన్' కార్యక్రమంలో భాగంగా స్వీడన్‌కు చెందిన ఎన్ఆర్ఐ ఉన్నం నవీన్‌కుమార్‌ను సీఎం తన ఇంటికి ఆహ్వానించారు. ఉదయంనుంచి సాయంత్రం వరకు సీఎంతో ఉండే అవకాశాన్ని కల్పించారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో స్వీడన్‌నుంచి వచ్చిన నవీన్‌కుమార్ ఐదు నెలలపాటు తెలుగుదేశం పార్టీ విజయం కోసం పని చేశారు. ఆ సమయంలో చంద్రబాబు పిలుపు మేరకు వందల సంఖ్యలో ఎన్ఆర్ఐలు సొంత రాష్ట్రానికి వచ్చి చంద్రబాబును సీఎం చేసుకుంటే కలిగే లాభాలపై ప్రజలను చైతన్య పరిచారు. అలా నాడు విదేశాలనుంచి వచ్చి ఎన్నికల్లో పనిచేసిన వారికి గౌరవించుకునే కార్యక్రమంలో భాగంగా.. నాటి సేవల్లో టాప్‌లోవున్న వారిని పిలిచి గౌరవించాలని సీఎం భావించారు. ఎన్నికల సమయంలో కుప్పం సహా శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, చంద్రగిరి సెగ్మెంట్లలో తెలుగుదేశం అభ్యర్థుల విజయానికి నవీన్ కృషి చేశారు. ఈక్రమంలో నాడు ప్రకటించినట్టు నవీన్‌ను సీఎం ఇంటికి పిలిచి మాట్లాడారు. రోజంతా సీఎం నివాసంలో ఉన్న నవీన్ ముఖ్యమంత్రి రోజూవారీ రివ్యూలు, పనితీరును సవివరంగా తెలుసుకున్నారు. రాష్ట్రం, రాష్ట్ర భవిష్యత్ కోసం ఎన్ఆర్ఐలు వివిధ దేశాల నుంచి ఎన్నికల సమయంలో సొంతూళ్లకు వచ్చి పని చేయడం ఎంతో స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా రాష్ట్రం బాగుండాలనే బాధ్యతతో పని చేసిన ఎన్ఆర్ఐలందరినీ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఎన్ఆర్ఐ మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవి వేమూరు నేతృత్వంలో ఏపీకి వచ్చి పనిచేసిన ఎన్ఆర్ఐలలో నవీన్ ముందు వరుసలో నిలిచారు. దీంతో ఈ రోజు ముఖ్యమంత్రితో 'డే విత్ సీబిఎన్' కార్యక్రమానికి నవీన్‌కు అవకాశం కల్పించారు. దేశంలో ప్రముఖ నేత అయిన చంద్రబాబు నాయుడుతో కలిసి ఒక రోజంతా ఉండడంపై నవీన్ సంతోషం వ్యక్తం చేశారు. చంద్రబాబును అభిమానించే వారికి, నేడు తనకిచ్చిన అవకాశం మరింత ఉత్సాహాన్ని ఇస్తుందని నవీన్ అన్నారు. స్వయంగా సీఎం ఒక రోజు పనితీరును దగ్గరుండి చూసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి నవీన్ ధన్యవాదాలు తెలిపారు.

# పంట నష్టాలు లెక్కలేయండి

## 'ఫెంగల్' పరిస్థితిపై సీఎం చంద్రబాబు సమీక్ష



- తాజా పరిస్థితులను నివేదించిన అధికారులు
- ఎన్యూమరేషన్ పూర్తి చేయాలన్న ముఖ్యమంత్రి
- వర్షాలు తగ్గేవరకూ అప్రమత్తం: సీఎం ఆదేశాలు

అమరావతి (చైతన్య రథం): ఫెంగల్ తుఫాను ప్రభావం, ప్రభుత్వ సహాయక చర్యలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్షించారు. ఉండవల్లిలోని తన నివాసంలో సీఎం నిర్వహించిన సమీక్షకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. తుఫాన్ ప్రభావంతో గత 5రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 31ఎంఎం వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు. ఇందులో తిరుపతి జిల్లాలో 178 ఎ.ఎం, చిత్తూరు జిల్లాలో 93 ఎం.ఎం, నెల్లూరు జిల్లాల్లో 88 ఎంఎం, అన్నమయ్య జిల్లాలో 65ఎం.ఎం వర్షపాతం నమోదైనట్టు తెలిపారు. మొత్తం 53 మండలాల్లో తుఫాను ప్రభావం ఉందని.. భారీ వర్షాలున్న ప్రాంతాల్లో రిలీఫ్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి ప్రజలను తరలించినట్టు అధికారులు తెలిపారు. ప్రాథమిక అంచనాల ప్రకారం 6,824 హెక్టార్లమేర వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయని అధికారులు వివరించారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని..దీనికి అవసరమైన ఎన్యూమరేషన్ ప్రక్రియ పూర్తి చెయ్యా లని ముఖ్యమంత్రి సూచించారు. వర్షం కారణంగా తడిచిన ధాన్యం ఉంటే రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చెయ్యాలని సీఎం సూచించారు. వర్షాల ప్రభావం పూర్తిగా తగ్గేవరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

# వ్యవస్థీకృత నేరంగా రేషన్ బియ్యం అక్రమ రవాణా

- పోర్టుల నుంచి అక్రమ రవాణాపై ఉక్కుపాదం
- కాకినాడ పోర్టులో ఐదు గోడౌన్లలో సార్టెక్స్ మిషన్ల ఏర్పాటుపై విచారణ
- చీఫ్ సెక్యూరిటీ అధికారి నియామకంతో పోర్టులో భద్రత మరింత కట్టుదిట్టం
- మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయాలు
- పోలీస్, రవాణా, సివిల్ సప్లయిస్, మారిటైమ్ బోర్డు అధికారులతో సమీక్ష



అమరావతి (చైతన్యరథం): పేదల కోసం ఉద్దేశించిన బియ్యాన్ని అక్రమంగా రవాణా చేయడాన్ని వ్యవస్థీకృత నేరంగా పరిగణించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర సచివాలయంలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో కూడిన మంత్రివర్గ ఉపసంఘం సోమవారం సమావేశమై ఈ అంశంపై చర్చించింది.

ఈ సమావేశంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ, శాంతిభద్రతల ఐజీ, సివిల్ సప్లయిస్ ఎక్స్ అఫిషియో సెక్రెటరీ, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఎండీ, మారిటైమ్ బోర్డు సీఈఓ, కస్టమ్స్, కాకినాడ పోర్టు, రవాణాశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా, కాకినాడ పోర్టులో జరుగుతున్న వ్యవహారాలపై చర్చించారు. కాకినాడ పోర్టులో భద్రతా వ్యవస్థను బలోపేతం చేయాలని నిర్ణయించారు.

ఇందులో భాగంగా కాకినాడ పోర్టు భద్రత కోసం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్‌ను నియమించాలని నిర్ణయం తీసుకున్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాను వ్యవస్థీకృత నేరంగా పరిగణిస్తున్నందున పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాకినాడ పోర్టు, పరిసర ప్రాంతాల్లో రవాణా కార్యకలాపాలపై నిఘాను కట్టుదిట్టం చేయనున్నారు. కాకినాడ యాంకరేజ్ పోర్టులో బియ్యం ఎగుమతి చేస్తున్న స్టెల్లా నౌకపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

కాకినాడ పోర్టులోని ఐదు గోడౌన్లలో సార్టెక్స్ మిషన్లు ఉన్న అంశంపై చర్చించారు.గోడౌన్లలో యంత్రాలు ఏ విధంగా ఏర్పాటు చేశారని మారిటైమ్ బోర్డు, కాకినాడ పోర్టు అధికారులను మంత్రులు ప్రశ్నించారు. సార్టెక్స్ యంత్రాలను ఏర్పా టుపై విచారణ చేపట్టాలని, అందుకు బాధ్యులైనవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## సాక్షి ఎడిటర్ వర్ధెల్లి మురళి అబద్ధాల కుతంత్రం -4

# దోపిడీ వ్యక్తిత్వం తనను తానే దహించుకుంటుంది

'జగన్‌ను వ్యక్తిత్వ హననం చేయడానికి ఒక బలమైన వర్గం పదమూడేళ్లుగా మీడియారంగంలో బ్రూటల్ డామినెన్స్‌ను ఏర్పాటు చేసుకోగలిగింద'ని వర్ధెల్లి మురళి 1.12.2024 ఆదివారం సాక్షి పత్రికలో రాసిన సుదీర్ఘ వ్యాసం, దొంగే.. దొంగ దొంగ అన్నట్లుగా ఉంది. సాక్షి మీడియాను దోపిడీ దుడ్డుతో స్థాపించారు. రాజకీయ ముసుగులో జగన్ చేస్తున్న దోపిడీ, నేరాలను ప్రశ్నిస్తున్న మీడియా సంస్థల, రాజకీయ పార్టీ నేతల, చివరకు న్యాయమూర్తుల శీలహననం చేస్తున్నది జగన్ మీడియానే. దోపిడీ చేసిన డబ్బు వెదజల్లి సోషల్ మీడియాలో వందల, వేల సంఖ్యలో సైకో సైన్యాన్ని ఏర్పరచుకున్నారు. వందలాది సోషల్ ఛానల్స్‌ను కొనేశారు. కొన్ని జాతీయ మీడియా సంస్థలకు తాయిలాలు వెదజల్లి వశపర్చుకున్నారు.

ఇలా మీడియాలో బ్రూటల్ డామినెన్స్ ఏర్పాటు చేసుకొని చంద్రబాబు, రామోజీరావు, వేమూరి రాధాకృష్ణ, బీఆర్ నాయుడుల వ్యక్తిత్వాల హననమే సింగిల్ పాయింట్ ఎజెండాగా.. ధారావాహికంగా అబద్ధాలు రాస్తున్నది జగన్ మీడియానే. తమ దుష్ట లక్షణాల్ని ఎదుటివారికి అంటగట్టి.. రాయించిన అబద్ధమే వందసార్లు రాయించడం జగన్ నైజం. రామోజీరావు సంస్థలన్నీ సుదీర్ఘ కాయకష్టంతో, విలువలతో వ్యాపారం చేసి ఎదిగాయి. జగన్ తన దోపిడీ, నేరాలతో అమాంతం ఎదిగారనేది జగమెరిగిన సత్యం. దివంగతులైన రామోజీరావు వ్యక్తిత్వాన్ని నేటికీ హననం చేస్తున్నది సాక్షి మీడియానే. స్వర్గీయ రామోజీరావు వ్యక్తిత్వాన్ని అవినీతి సాక్షి ఏనాటికి దహించలేదు. ఆయన పద్మవిభూషణుడిగా, ప్రజాస్వామ్య యోధుడిగా వెలుగొందుతూనే ఉంటారు. చంద్రబాబు చేసిన సైబరాబాద్ సృష్టిని, స్థాపించిన విద్యుత్ ప్లాంట్లు, పట్టిసీమ, కియా పరిశ్రమ, డ్వాక్రా వ్యవస్థ, పింఛన్ల పెంపు, అమరావతి, పోలవరం, చేసిన సామాజిక న్యాయం చెరిపేస్తే చెరిగేవి కాదు. అసెంబ్లీలో భువనమ్మ వ్యక్తిత్వాన్ని హననం చేయిస్తూ రాక్షసానందం పొందింది జగనే.చివరకు తల్లి,చెల్లి వ్యక్తిత్వ హననం చేసిన దుర్మార్గుల్ని వెనకేసుకొస్తున్నది ఎవరు? వ్యక్తిత్వ హనన చేష్టలు, కుల, మత, ప్రాంతీయ విద్వేషాలపై ఆధారపడింది జగన్ పార్టీనే. నీతిపరులైతే సీబీఐ కోర్టు వాయిదాలకు హాజరై తీర్పు పొందకుండా.. 11 ఏళ్ల నుంచి ఎందుకు తప్పించుకుని తిరుగుతున్నారు? దోపిడీదారుడు, నేరస్థుడు తన వ్యక్తిత్వాన్ని తానే ధ్వంసం చేసుకుంటాడు. వివేకానందరెడ్డి హత్య కేసులో అవినాష్‌రెడ్డిని రక్షించి జగన్ తన వ్యక్తిత్వాన్ని తానే హననం చేసుకున్నారు.. అంతేకానీ మరెవ్వరూ చేయలేదు. ప్రజాస్వామ్య మీడియా విలువల్ని, చంద్రబాబు వ్యక్తిత్వాన్ని, నీలి మీడియా బ్రూటల్ డామినెన్స్ ఏమీ చేయలేవని ఇప్పటికే చరిత్ర నిరూపించింది. దోపిడీ, నేరమయ అబద్ధాల ప్రచార విధానాలు మానుకొని నిర్మాణాత్మక రాజకీయాల వైపు మారకపోతే జగన్‌తో పాటు ఆయనను నమ్ముకున్నవారు సైతం రాజకీయంగా మునిగిపోక తప్పదు.

సెకీ ఒప్పందంపై రాసినవి కూడా అబద్ధాలే. మొదటిది 2021 జనవరిలో గుజరాత్‌తో రూ. 1.90లకు సెకి ఒప్పందం చేసుకున్నది. 2021 డిసెంబర్‌లో అదే సెకితో రూ.2.49లకు జగన్ ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం ముడుపుల కోసం కాకపోతే మరేంటి? ఇతర రాష్ట్రాల ఒప్పందాలతో పోల్చుకుంటే చంద్రబాబు ప్రభుత్వం తక్కువ రేట్లకే ఒప్పందం చేసుకున్నది. ఇక రెండోది.. చంద్రబాబు ప్రభుత్వం 2014-19 మధ్య 7,500 మెగావాట్ల సామర్థ్యం గల గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లు రాయలసీమలో స్థాపించి స్థానికులకు 13వేల ఉద్యోగాలు కల్పించింది. ఈ విద్యుత్ ప్లాంట్ల స్థాపనవల్ల రాయలసీమ రైతుల భూములకు విలువ పెరిగింది. ప్రభుత్వానికి పన్నులు వచ్చాయి. రాజస్థాన్ ప్లాంట్లలో తయారయ్యే 7 వేల మెగావాట్ల విద్యుత్‌కొనుగోలు వల్ల విద్యుత్ వినియోగదారులపై లక్ష కోట్ల భారం పడుతుంది. రాయలసీమ రైతుల భూములకు విలువ పెరగదు. స్థానికులకు ఉద్యోగాలు రావు. రూ.1,750 కోట్ల కమిషన్‌కు కక్కుర్తి పడి ఇంత భారీగా రాష్ట్రంపై విద్యుత్ భారాలు మోపడమేకాక రాయలసీమకు కూడా ద్రోహం చేశారు. రాజస్థాన్ నుండి ఏపీకి తెచ్చే సోలార్ విద్యుత్ ట్రాన్స్‌మిషన్ లాస్ తదితరాలు ఉండవని చెప్పడం అబద్ధమే. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ నాగార్జునరెడ్డి, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్‌కు ఈ అదనపు చార్జీల విషయంపై లెటరు రాసింది నిజం కాదా? అన్నీ కలిపి ఒక యూనిట్ రూ.5లు అవుతుందనేది నిజం. అమెరికాకు చెందిన ఎస్ఈసి రిపోర్ట్ పేరా 80నుండి 84 వరకు లంచాల విషయం ఏపీ ముఖ్య నేత విషయం రాయబడి ఉన్నది నిజం కాదా? ఎస్ఇసికి ఎందుకు పరువు నష్టం నోటీసు ఇవ్వలేదు? ఈనాడు, ఆంధ్రజ్యోతికి ఇచ్చిన లీగల్ నోటీసు గుడ్డి బెదిరింపు కాదా? సింహాలు తాటాకు చప్పుళ్ళకు భయపడతాయా!

హామీల అమలులో వైఫల్యం డైవర్షన్ కోసమే. జగన్ వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారనే మురళి పాచి పాట కూడా అబద్ధమే. జగన్ ప్రభుత్వం మొదటి ఐదునెలల్లో పింఛను రూ.250, డ్రైవర్లకు 10వేలు మినహా ఏ ఇతర నవరత్న హామీలను అమలు చేయలేదు. పైగా అన్న క్యాంటీన్లు, నిరుద్యోగ భృతి, పండగ కానుకలు, పెళ్లి కానుకలు లాంటి 120 చంద్రబాబు ప్రభుత్వ సంక్షేమ పథకాల్ని జగన్ రద్దు చేశారు. ఖజానాను జగన్ దివాళా తీయించినా చంద్రబాబు తన అనుభవంతో ఐదు నెల్లోనే ఒకే దఫా రూ.1,000 పింఛన్ పెంచి ఇస్తున్నారు. 198 అన్న క్యాంటీన్లను ప్రారంభించారు. ఇప్పటికే 50 లక్షల మంది ఉచిత గ్యాస్ బుక్ చేసుకున్నారు. రూ.4,500 కోట్ల ఖర్చుతో 16 వేల పంచాయతీల్లో పనులు చేస్తున్నారు. యుద్ధప్రాతిపదికన రోడ్లు, గుంతలు పూడుస్తున్నారు. ధాన్యం బకాయిలు చెల్లించడమే కాక, తాజాగా కొన్న ధాన్యానికి 24 గంటల్లోనే నగదు జమ చేస్తున్నారు. రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించారు. పోలవరం, అమరావతికి కేంద్ర నిధులు సాధించారు. విశాఖ రైల్వే జోన్, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రభుత్వం కాపాడింది. కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. వరద సమయంలోనే తుంగభద్ర గేటు బిగించి రాయలసీమకు నీటి భద్రత కల్పించడమైంది. 16,347 ఉపాధ్యాయ నియామకాలు, 6,100 పోలీసు ఉద్యోగ నియామకాలకై లోకేష్ కృషి చేస్తున్నారు. ఇలా ఆరు నెలలు కూడా నిండకముందే 300లకు పైగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చంద్రబాబు ప్రభుత్వం చేయడం ఒక రికార్డు. కూటమి ప్రభుత్వ వైఫల్యం చెందిందనేది పచ్చి అబద్ధం. కుంభకోణాల నుండి డైవర్షన్ చేస్తున్నది వైకాపానే. ప్రతిపక్ష నేతగా, కుటుంబ పెద్దగా వైఫల్యం చెందింది జగనే!!



- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

చైతన్యరథం

# తీసుకున్న అప్పు తీర్చమంటే..

# ఎంపీ వైఎస్ అవినాష్ పేరు చెప్పి బెదిరిస్తున్నారు




- పేద రైతుల భూములు ఆక్రమించి ఇంజనీరింగ్ కాలేజీ నిర్మించారు
- సౌదీలో అక్రమ నిర్బంధం, నా భర్తను స్వదేశానికి రప్పించండి
- మంత్రి లోకేష్ 48వ రోజు ప్రజాదర్బార్‌లో ప్రజల విన్నపాలు
- సమస్యలు పరిష్కరించి అండగా ఉంటామని మంత్రి భరోసా

అమరావతి (చైతన్యరథం): విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 48వ రోజు ప్రజాదర్బార్‌కు సోమవారం మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేష్‌ను స్వయంగా కలిసి తమ సమస్యలు విన్నవించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి.. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు

తన వద్ద తీసుకున్న అప్పు చెల్లించకుండా వైసీపీ ఎంపీ అవినాష్‌రెడ్డి, ఆ పార్టీ నాయకుడు వైఎస్ మధు పేర్లు చెప్పి బెదిరిస్తున్నారని సత్యసాయి జిల్లా తూపల్లికి చెందిన సి.అమ్మాజీ.. మంత్రి లోకేష్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఏడాది క్రితం పులివెందులకు చెందిన షేక్ సాయి అనే వ్యక్తికి దశలవారీగా రూ.40 లక్షల వరకు అప్పు ఇచ్చాం. ఇప్పటివరకు రూపాయి కూడా చెల్లించ కపోగా..మాపై వేధింపులకు పాల్పడుతున్నాడు. తాము వైసీపీ వ్యక్తులమని, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైఎస్ మధు అనుచరులమంటూ బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి తగిన న్యాయం చేయడంతో పాటు తమకు ప్రాణరక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం, దరిమడుగులో పేద రైతులకు చెందిన 13.70 ఎకరాలను ఆక్రమించి మాజీ మంత్రి, వైసీపీ నేత ఆదిమూలపు సురేష్, అతని సోదరుడు ఆదిమూలపు సతీష్ ఇంజనీరింగ్ కాలేజీ నిర్మించారని, విచారించి తగిన న్యాయం చేయాలని గ్రామానికి చెందిన బట్టగిరి వెంకట రామాంజులరెడ్డి,దర్శికి చెందిన కేసరి రంగ లక్ష్మమ్మ... మంత్రి లోకేష్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. 2003లో ఆదిమూలపు సురేష్ తండ్రి దివంగత ఆదిమూలపు శ్యామ్యూల్ జార్జ్.. సర్వే నెంబర్ 841/1లో ఆరుగురు పేదరైతులకు చెందిన భూములను తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు.అనంతరం ఆయా భూముల్లో ఇంజనీరింగ్ కాలేజీ నిర్మించి రైతులకు ద్రోహం చేశారు. సదరు భూముల కోసం 15 ఏళ్లుగా పోరాటం చేస్తున్నామని, ఏ అధికారి ఇంత వరకు స్పం దించలేదని కన్నీటిపర్యంతమయ్యారు. విచారించి తమ భూములు తిరిగి ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీ లించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న 1,800 మందికి వేతనాల పెం పుతో పాటు సర్వీస్‌తో కూడిన FTE (FIXED TENURE EMPLOYEE) వర్తింపజేయాలని రూరల్ డెవలప్‌మెంట్ డిపార్ట్ మెంట్(ఎంజీఎన్ఆర్ఈజీఎస్) అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ ప్రతినిధులు.. మంత్రి లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వంపై భారం పడకుండానే ఆప్కాస్ ద్వారా ఎఫ్‌టీఈ కన్వర్షన్ చేసి ఆదుకోవాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

సౌదీ అరేబియాలో అక్రమ నిర్బంధానికి గురైన తన భర్త షేక్ ఇస్మాయిల్‌ను విడిపించి స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని ఏలూరు జిల్లా తంగెళ్ల మూడికి చెందిన షేక్ నగీన.. మంత్రి లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు.

తన భర్త ఏడేళ్ల క్రితం సౌదీ అరేబియా వెళ్లి రొవాడ ఖలీద్ బిన్వాలిద్‌లో డ్రైవర్‌గా పనిచేస్తున్నారని తెలిపారు. ఆ కారు ప్రమాదానికి గురైందని, ఆ ప్రమాదంలో ఎలాంటి నష్టం జరగలేదని తెలిపారు.తన భర్త తప్పులేకపోయినా కారు యజమాని కేసు నమోదు చేయడంతో పాటు తన భర్త పాస్ పోర్ట్ స్వాధీనం చేసు కుని రూ.7లక్షల నగదు డిమాండ్ చేస్తున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. తన భర్తను స్వదేశానికి తీసుకు వచ్చేలా సాయం చేయాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

ప్రజారవాణా శాఖలో రెగ్యులర్ డ్రైవర్లుగా నియామ క పత్రాలు పొందిన తమకు పూర్తి జీతం మంజూర య్యేలా చర్యలు తీసుకోవాలని సిబ్బంది. మంత్రి లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్ట్ డ్రైవర్లుగా పని చేస్తున్న తమను గతేడాది క్రమబద్ధీకరించారని, అయితే 14నెలలుగా పూర్తి జీతం రాక ఇబ్బందులు పడుతున్నా మని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశీలించి తగిన చర్య లు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

మంగళగిరి పట్టణంలోని ఆటోనగర్, ఆల్ఫా సెంటర్, శ్రీ బాలాజీ ఫార్చ్యూన్ టవర్స్ ప్రాంతాల్లో డ్రైనేజీ నిర్మాణంతో పాటు పూర్తి నిడివిగల రోడ్డు సౌకర్యం కల్పించాలని ఆయా ప్రాంతాల నివాసితులు.. మంత్రి లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి డ్రైనేజీ నీటిని మళ్ళించాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.





















# రూ.11,467 కోట్లతో రాజధాని పనులు

- అమరావతి పనులకు టెండర్లు పిలిచేందుకు సీఆర్డీఏ ఓకే
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన 41వ సీఆర్డీఏ అథారిటీ భేటీ
- భవనాలు, రోడ్లు, మౌలిక వసతులు చేపట్టేందుకు అనుమతులు
- హామీ ఇచ్చిన విధంగా మూడేళ్లలో అమరావతి పూర్తి
- నిర్ణయాలను మీడియాకు వెల్లడించిన మంత్రి నారాయణ



అమరావతి: రాజధాని అమరావతిలో రూ.11,467 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టబోతున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. ఈమేరకు సీఆర్డీఏ అథారిటీ అనుమతించిందన్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ 41వ అథారిటీ సమావేశం సోమవారం జరిగింది. మొత్తం 23 అంశాల అజెండాగా ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో జరిగిన భేటీకి మంత్రి నారాయణ హాజరయ్యారు. భేటీ అనంతరం ఆయన మాట్లాడుతూ.. రూ.2,498 కోట్లతో రహదారి పనులు, రూ.1508 కోట్లతో పాలవాగు, కొండవీటి వాగు చేపట్టనున్నట్లు తెలిపారు. మూడు రిజర్వాయర్ల నిర్మాణానికి, సీఆర్డీఏ పరిధిలో రూ.3.523 కోట్లతో భవనాల నిర్మాణానికి సీఆర్డీఏ అథారిటీ అనుమతించిందన్నారు. రాజధానిలో గెజిటెట్, నాన్ గెజిటెడ్ అధికారులు, సెక్రెటరీలు, ప్రిన్సిపల్ సెక్రెటరీలకు భవనాల నిర్మాణం చేపడతామన్నారు. ఐదు ఐకానిక్ టవర్లకు ఈనెల 15లోపు డిజైన్లు వస్తాయన్న మంత్రి.. నెలాఖరులోపు డిజైన్లు ఆమోదం పొందితే టెండర్లు పిలుస్తామన్నారు. రాజధాని విషయంలో పలు కమిటీలు వేసి నివేదికల ఆధారంగా ముందుకెళ్తున్నామన్నారు. రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ లేఅవుట్‌లలో రోడ్లు, మౌలిక వసతుల కల్పనకు రూ.3859 కోట్లకు అనుమతి ఇచ్చినట్టు మంత్రి వివరించారు. వీటితోపాటు హ్యాపీనెస్ట్ ప్రాజెక్టుకు అథారిటీ ఆమోదం తెలిపిందన్నారు. ఆయా పనులకు వెంటనే టెండర్లు పిలిచి జనవరి నుంచి పనులు ప్రారంభిస్తామన్నారు.

ఇక అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్‌లోని ఐదు ఐకానిక్ టవర్లు, అసెంబ్లీ, హైకోర్టు భవనాల డిజైన్లకు ఇప్పటికే టెండర్లు పిలిచామని.., ఈనెల 15నాటికి డిజైన్ల టెండర్లు పూర్తవుతాయన్నారు. డిసెంబర్ నెలాఖరుకు ఆయా భవనాల నిర్మాణాలకు కూడా టెండర్లు పిలుస్తామన్నారు. సీఎం చంద్రబాబు పిలుపుతో కేవలం 58 రోజుల్లో రైతులు 34 వేల ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ఇచ్చారని.. .అలాంటి రైతులను గత ప్రభుత్వం అనేక రకాలుగా ఇబ్బంది పెట్టిందన్నారు. ఆడవారిని కూడా చూడకుండా హింసించారని, అసలు రాజధాని అమరావతిలో ఉండకూడదని ప్రయత్నం చేశారన్నారు.

### అథారిటీ ఆమోదించిన మొత్తం 23 అంశాలు...

- సాంకేతిక కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం కాంట్రాక్ట్ ఏజెన్సీలతో ఒప్పందాలు రద్దు చేసుకున్నప్పటి నుంచి 120 రోజుల్లోగా పెండింగ్ బిల్లులు చెల్లించేందుకు అథారిటీ ఆమోదం. సాంకేతిక కమిటీకి ప్రభుత్వం ఆమోదం తెలు పుతూ నవంబర్ 27న జీవో ఎంఎస్ 123 విడుదల.
- అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో భాగంగా మధ్యలో నిలిచిపోయిన గెజిటెడ్ ఆఫీసర్స్ టైప్ -1, టైప్ -2, క్లాస్ 4 ఉద్యోగుల అపార్ట్‌మెంట్స్ పూర్తికి 594.54 కోట్లకు అథారిటీ ఆమోదం.
- గెజిటెడ్ ఆఫీసర్స్ టైప్ -1, టైప్ -2, క్లాస్ -4 ఉద్యోగుల క్వార్టర్ల వద్ద మౌలిక వసతుల కల్పనపనులను 226.26 కోట్లతో చేపట్టేందుకు అథారిటీ ఆమోదం.

తాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి, వరదనీటి కాల్వ పనులు, వీధి దీపాలు, అంతర్గత రహదారులు, బిల్డింగ్ సెక్యూరిటీ, ల్యాండ్ స్కేపింగ్ పనులను చేపట్టేందుకు 2018 డిసెంబర్ 18న 121.34 కోట్లకు అథారిటీ ఆమోదం తెలిపింది..మార్చి 2019 లో పనులు ప్రారంభం అయ్యాయి..జూన్ 2019 లో నిలిచిపోయాయి..తిరిగి కాంట్రాక్ట్ ఏజెన్సీకి రెండేళ్ల (%ఙూ(ఙజుఖీజుజు ాఞాదీఞాఞ్రాజు=ఞాఙ%)తో పనులు చేపట్టేలా ఇచ్చేందుకు నిర్ణయం.

- నాన్ గెజిటెడ్ ఆఫీసర్ల ఇళ్లకు మిగిలిన పనులను 607.50 కోట్లతో చేపట్టడానికి అథారిటీ ఆమోదం. మొత్తం 1140 ఫ్లాట్లు 12 టవర్లలో సిల్ట్ ప్లస్ 12 అంతస్తులతో నిర్మాణం.
- నాన్ గెజిటెడ్ ఆఫీసర్ల ఇళ్లకు మిగిలిన పనులు, మౌలిక వసతులను 594.36 కోట్లతో చేపట్టేందుకు అథారిటీ ఆమోదం. మొత్తం 9 టవర్లు, సిల్ట్ ప్లస్ 12 అంతస్థులుతో మొత్తం 855 ఫ్లాట్లు నిర్మాణం.
- ఆలిండియా సర్వీస్ అధికారులు (ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు)కు 115 బంగ్లాల పెండింగ్ పనులను 516.6 కోట్లతో చేపట్టేందుకు అథారిటీ ఆమోదం.
- 13 -ఎల్పీఎస్ జోన్లలో మొత్తం 8496.30 ఎకరాల్లో మౌలిక వసతులను రూ.3859.66 కోట్లతో చేపట్టేందుకు అథారిటీ ఆమోదం.
- అమరావతిలో హ్యాపీ నెస్ట్ ప్రాజెక్ట్ చేపట్టేందుకు సవరించిన అంచనాలకు (984.10 కోట్లకు) ఆమోదం. కొత్తగా టెండర్లు పిలిచేందుకు అనుమతి, ప్రాజెక్ట్ ఆలస్యంతో నష్టపోయిన 270.71 కోట్లు ప్రభుత్వం చెల్లించేందుకు అనుమతి.
- అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ గతంలో ఇచ్చిన కాంట్రాక్ట్‌లు ప్యాకేజి 1నుంచి ప్యాకేజి 22 వరకూ, సీడ్ యాక్సిస్ రోడ్డుకు సంబంధించిన ప్యాకేజీల రద్దుకు అథారిటీ ఆమోదం.
- కేపిటల్ సిటీలో ఎన్ -9 రోడ్డుకు ప్యాకేజీ 4 కింద మిగిలిపోయిన మౌలిక వసతుల కల్పన కోసం రూ.522.39 కోట్లకు పాలనాపరమైన అనుమతులు మంజూరుకు అథారిటీ ఆమోదం.
- కేపిటల్ సిటీలో ఎన్ -18 రోడ్డుకు ప్యాకేజీ -5 కింద మిగిలిపోయిన మౌలిక వసతులు కల్పించేందుఉ 98.17 కోట్లకు ఆమోదం.
- కేపిటల్ సిటీలో ఎన్ -15 రోడ్డుకు ప్యాకేజీ -6 కింద మిగిలిపోయిన మౌలిక వసతులు కల్పించేందుకు 482.01 కోట్లకు ఆమోదం.
- కేపిటల్ సిటీలో %జు%6 రోడ్డుకు ప్యాకేజి - 7 కింద మిగిలిపోయిన నిర్మాణ పనులమౌలిక వసతులు కల్పించేందుకు 452.96 కోట్లకు ఆమోదం.
- కేపిటల్ సిటీలో ఎన్-8 రోడ్డుకు ప్యాకేజి -8 కింద మిగిలిపోయిన నిర్మాణ పనుల మౌలిక వసతులు కల్పించేందుకు 522.92 కోట్లకు ఆమోదం.
- కేపిటల్ సిటీలో ఎన్-11 రోడ్డుకు ప్యాకేజి -9 కింద మిగిలిపోయిన నిర్మాణ పనుల మౌలిక వసతులు కల్పించేందుకు 419.85 కోట్లకు ఆమోదం.
- అమరావతిలో ట్రంక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, వరద నీటి యాజమాన్యం, గ్రీనరీ వర్క్‌కు సంబంధించి ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ నియామకానికి అథారిటీ ఆమోదం.

# 61 లక్షలు దాటినా.. తగ్గని జోరు

- దూసుకెళుతున్న టీడీపీ సభ్యత్వ నమోదు
- ప్రాంతీయ పార్టీల చరిత్రలో శిఖరస్థాయి
- ఆటుపోట్లు, సంక్షోభాలను తట్టుకున్న పోరాట పటిమ
- అన్నింటా తెలుగువారు ముందుండాలనేదే ఏకైక అజెండా



అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం రికార్డు స్థాయిలో జరుగుతోంది. సోమవారం నాటికి 61 లక్షలకు పైగా సభ్యత్వాల నమోదుతో దూసుకెళుతోంది. రోజుకు సరాసరి లక్షన్నర మంది చొప్పున వివిధ వర్గాల ప్రజలు, కార్యకర్తలు సభ్యత్వం తీసుకుంటున్నారు. పాత సభ్యత్వాల పునరుద్ధరణతో పాటు, నూతన సభ్యత్వాలు కూడా భారీగా నమోదవుతున్నాయి. ప్రాంతీయ పార్టీల చరిత్రలో ఎవరూ చేరుకోలేని స్థాయిలో టీడీపీ సభ్యత్వ నమోదు జరుగుతోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

ఎన్నో సంక్షోభాలను తట్టుకొని ప్రజామద్దతును కూడగట్టుకున్న పార్టీ దేశంలో ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీనే. ప్రత్యర్థి పార్టీల ఎత్తుగడలను, కుట్రలను సమర్థవంతంగా ఎదుర్కొంటూ అసలు సిసలైన పోరాట పటిమను కొనసాగిస్తోంది. తెలుగువాడి ఆత్మగౌరవ నినాదం అనే ఒకే ఒక్క పిలుపుతో ప్రభంజనంలా కదిలి, తెలుగువారికి సరికొత్త రాజకీయాన్ని పరిచయం చేసింది తెలుగుదేశం పార్టీ. "నేను తెలుగు వాడిని.. నాది తెలుగుదేశం పార్టీ"అంటూ నందమూరి తారకరామారావు స్థాపించిన పార్టీ తెలుగువారికి స్వర్ణయుగపు వైభవాన్ని ఇచ్చింది. మహిళా సాధికారతకు పెద్దపీట వేసింది. సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి బాటలు వేసింది. తెలుగు వారంతా మంచి జీవితం గడపాలి, అన్ని రంగాల్లో తెలుగువారు ముందుండాలి... అప్పటికీ ఇప్పటికీ తెలుగుదేశం పార్టీ ధ్యేయం ఇదే.

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే సమాజంలోని బడుగు బలహీన వర్గాలకు సామాజిక, రాజకీయ గుర్తింపు వచ్చింది. నిరుపేదల ఆకలి తీర్చి గూడులేని దీనజనులకు నీడనిచ్చింది. అటు ఉమ్మడి రాష్ట్రాన్ని, ఇటు విభజిత ఆంధ్రప్రదేశ్‌ని అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కించింది.

ప్రజల దగ్గరకే అధికారుల్ని పంపి, అధికారాన్ని ప్రజలకు చేరువ చేసిన పార్టీ తెలుగుదేశం. ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా తెలుగుదేశం పార్టీది ఎప్పుడూ ప్రజల పక్షమే. పేదరికం లేని సమాజాన్ని తయారు చేయడానికి, పేద ప్రజల ముఖాల్లో వెలుగులు నింపడానికి నిరంతరం శ్రమిస్తోంది తెలుగుదేశం పార్టీ. రాష్ట్రాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ, భావితరాల భవిష్యత్తుకు భరోసా ఇస్తూ, రాష్ట్రాన్ని స్వర్ణయుగం వైపు తీసుకెళుతోంది.

వాట్సాప్ ద్వారా కూడా చాలా సులభంగా సభ్యత్వం పొందే వెసులుబాటు తెలుగుదేశం పార్టీ కల్పించింది. 100 రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకుంటే రూ 5 లక్షల ప్రమాద బీమా కల్పిస్తోంది. ప్రమాదవశాత్తూ చనిపోతే మట్టి ఖర్చుల కింద రూ.10 వేలు తక్షణమే అందజేస్తారు.

కాగా... గత అక్టోబర్ 26న టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలైంది. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో ఒకేసారి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

చైతన్యరథం

# ఉద్యోగం పేరుతో రూ.7 లక్షలకు టోకరా

- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుడి ఫిర్యాదు
- భూ కబ్జాలు, సమస్యలపై క్యూ కట్టిన అర్జీదారులు
- వినతులు స్వీకరించిన నూకసాని, నజీర్ అహ్మద్, నేతలు





మంగళగిరి(చైతన్యరథం): తనకు హెూంగార్డ్ జాబ్ ఇప్పిస్తానని రూ.7లక్షలు తీసుకుని హెూంగార్డు మండ్ల వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి పండిట్‌లు ఇద్దరూ మోసం చేశారు.. వారిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని కృష్ణా జిల్లా చల్లపల్లి మండలం పుచ్చగడ్డ గ్రామానికి చెందిన బాధితుడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్‌లో నేతలకు ఫిర్యాదు చేశాడు. టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఎమ్మెల్యే నజీర్ అహ్మద్, ఖాదీ గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కె.కె.చౌదరి, ఏపీ హ్యాండ్ లూమ్ కోఆపరేటివ్ చైర్‌పర్సన్ సజ్జా హేమలతలు అర్జీ స్వీకరించి విచారణ జరిపించి న్యాయం జరిగేలా చూస్తామని బాధితుడికి హామీ ఇచ్చారు.ఉద్యోగాల పేరుతో జరుగుతున్న మోసాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని.. ఉద్యోగాలు ఇప్పిస్తామని దబ్బులు డిమాండ్ చేస్తున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు

– అవుకు ఎస్ఆర్‌బీసీ రిజర్వాయర్ నిమిత్తం భూ సేకరణలో భాగంగా తమ ఊరి గ్రామస్తుల భూములు భూ సేకరణ కింద తీసుకుని నష్టపరిహారం చెల్లించారు. అయితే తమ నాలుగు కుటుంబాల భూములను మాత్రం తీసుకోలేదు.. తమ భూములను కూడా భూ సేకరణ కింద తీసుకుని తమకు నష్ట పరిహారం ఇప్పించాలని నంద్యాల జిల్లా అవుకు మండలం చెర్లోపల్లికి చెందిన పలువురు గ్రామస్తులు వేడుకున్నారు.

– తాము అమెరికాలో ఉండటంతో బాపట్ల జిల్లా రేపల్లెలోని తమ స్థలాన్ని కాటూరి వెంకట శివనాగ బాబు కబ్జా చేశాడు.. స్థలాన్ని కబ్జా నుంచి విడిపించి కబ్జాదారుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీనాథ్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు.

– వారసత్వంగా తమకు సంపూర్ణ హక్కు అనుభవం కలిగిన జీరాయితీ భూములకు ప్రస్తుతం ఆన్‌లైన్ అడంగల్, 1బీ రికార్డులో తమ సర్వే నెంబర్‌ను పూర్తిగా తొలగించారు. తమ పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయించుటకు అనేక పర్యాయాలు అధికారులకు అర్జీ పెట్టుకున్నా చర్యలు తీసుకోలేదు. తమ పేర్లను ఆన్‌లైన్ చేసి తమకు న్యాయం చేయాలని విశాఖపట్నం జిల్లా భీమిలి మండలం చిట్టివలస గ్రామానికి చెందిన చిల్ల కైలాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

– బాపట్ల జిల్లా జె.పంగులూరు మండలం కొప్పెరపాడు గ్రామానికి చెందిన ఎనికపాటి నారాయణస్వామి సమస్యను వివరిస్తూ గత ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే వల్ల తమకు నష్టం జరిగింది.. 90సెంట్ల భూమి ఉంటే విస్తీర్ణాన్ని తగ్గించారు.. దీనిపై అధికా రులు పరిశీలించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు.

– తిరుపతి మున్సిపాలిటీ పరిధిలో తాను చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాకపోవడంతో తన కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతుందని, దయచేసి తనకు రావాల్సిన బిల్లులు వెంటనే వచ్చే విధంగా చూడాలని తిరుపతికి చెందిన ఆర్.బాబు నాయుడు విజ్ఞప్తి చేశాడు.

– నిరుపేద యానాది కులానికి చెందిన తమ అనుభవంలో ఉన్న పొలాన్ని క్రిస్టియన్ స్కూలుకు ఇచ్చి తమకు గతంలో అన్యాయం చేశారని బాపట్ల జిల్లా అద్దంకి గ్రామానికి చెందిన బూదూరి వెంకట్రావు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు జరిగిన అన్యాయాన్ని గుర్తించి తమకు నివాస స్థలాలు కేటాయించి ఆదుకోవాలని కోరారు.

– తనకు ప్రభుత్వం ఇచ్చిన భూమిలో సాగు చేసుకుంటుంటే బాలిజమాను తండాకు చెందిన పలువురు తనపై దాడికి వచ్చారని.. వారి మీద చర్యలు తీసుకుని కబ్జాదారులు అక్రమంగా సృష్టించిన పాస్‌బుక్‌లు, 1బీ అడంగల్ రద్దు చేసి తనకు న్యాయం చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మండలం మాలగుండ్లపల్లి గ్రామానికి చెంది మేకల బాలకృష్ణ విజ్ఞప్తి చేశారు.

– తనకు తన తండ్రి రాసి ఇచ్చిన భూమిని వేరే వారు ఆన్‌లైన్ చేయించుకున్నా రు.. దానిని రద్దు చేసి అసలు భూ హక్కుదారులైన తన పేరుపై భూమిని ఆన్‌లైన్ చేసి తనకు న్యాయం చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం తలుపుల మండలం పొలం మాదిక వాండ్లపల్లికి చెందిన సాకే లక్ష్మీదేవి విజ్ఞప్తి చేశారు.





## పార్టీ అంటే ప్రాణమిచ్చే కార్యకర్త మహ్మద్ అలీ

### టీడీపీ కేంద్ర కార్యాలయంలో నివాళి

మంగళగిరి (చైతన్యరథం): తెలుగు దేశమే తన ప్రాణంగా..పార్టీ జెండానే తన ఊపిరి గా పసుపు సైనికుడై పార్టీ కోసం కష్టపడి కన్నుమూసిన గొప్ప కార్యకర్త మీర్జా మహ్మద్ అలీ అని టీడీపీ నాయకులు కొనియాడారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఇటీవల మృతి చెందిన కృష్ణా జిల్లా పమిడిముక్కల మండలం అలీఖాన్‌పేటకు చెందిన మహ్మద్ అలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కోసం ఆయన సేవలను ప్రశంసించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ టీడీపీకి కార్యకర్తలే వెన్నెముక అని.. అలీ లాంటి కార్యకర్తలను చూస్తే అది స్పష్టం అవుతుందన్నారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నా,అధికార పక్షంలో ఉన్నా ఎటువంటి ఒత్తిడులకు లొంగకుండా పార్టీ కోసం పనిచేసిన గొప్ప కార్యకర్త అన్నారు. కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఇలాంటి కార్యకర్తలు అండతో విజనరీ లీడర్ చంద్రబాబు, లోకేష్ నాయకత్వంలో ఏపీ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అశోక్ బాబు, ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఎమ్మెల్యే నజీర్ అహ్మద్, ఖాదీ గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కె.కె.చౌదరి, ఏపీ హ్యాండ్‌లూమ్ కోఆపరేటివ్ చైర్‌పర్సన్ సజ్జా హేమలత, మీడియా కోఆర్డినేటర్ దారప నేని నరేంద్ర బాబు, పర్చూరి కృష్ణ, టీడీపీ కేంద్ర కార్యాలయ రిసెప్షన్ ఇన్‌చార్జి హాజీ హసన్ బాషా, గౌస్ తదితరులు పాల్గొన్నారు.



## మద్యం అమ్మకాల్లో అక్రమాలపై కొరడా

- ఎంఆర్పీ ఉల్లంఘనలకు రూ.5 లక్షల జరిమానా
- రెండోసారి అదే తప్పు చేస్తే లైసెన్స్ రద్దు
- బెల్టుషాపులకూ ఇవే నిబంధనలు



అమరావతి (చైతన్యరథం): మద్యం అమ్మకాల్లో అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం కొరడా ఝుళిపించింది. వైన్ షాపుల్లో అక్రమాలను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భారీ జరిమానాలు విధిస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. వైన్ షాపుల్లో ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరకు మద్యం విక్రయిస్తే రూ.5 లక్షలు జరిమానా విధించనున్నారు. మరోసారి అదే తప్పు చేస్తే మద్యం దుకాణం లైసెన్స్ రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మద్యం దుకాణం పరిధిలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే రూ.5 లక్షల జరిమానా విధించనున్నారు. రెండోసారి ఇదే తప్పిదానికి పాల్పడితే సంబంధిత మద్యం దుకాణం లైసెన్స్ రద్దు చేస్తారు. ఈ మేరకు ఏపీ ఎక్సైజ్ చట్టం సెక్షన్ 47(1) ప్రకారం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. బార్‌ల నిర్వహణలో ఉల్లంఘనలకు పాల్పడినా ఇవే నిబంధనల కింద చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

చైతన్యరథం

# కాకినాడ పోర్టులో జగన్ అండ్ కో దందాలు

- గత ఐదేళ్లలో రేషన్ మాఫియాతో వేల కోట్లు దోచారు
- వైసీపీ నేతలకు అంతర్జాతీయ స్మగ్లర్లతో సంబంధాలు
- ఆ పార్టీకి చెందిన వారి కంపెనీదే ముఖ్య పాత్ర
- టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కె.జవహర్ ధ్వజం



మంగళగిరి(చైతన్యరథం):పేదల ఇంట్లో ఉండాల్సిన రేషన్ బియ్యం కాకినాడ పోర్టులో కనిపిస్తోంది.. రేషన్ బియ్యం స్మగ్లింగ్‌కు కాకినాడ పోర్టును జగన్‌రెడ్డి అండ్ కో అడ్డాగా మార్చారని మాజీ మంత్రి కె.జవహర్ ధ్వజ మెత్తారు.పార్టీ కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. తాజాగా 1,704 టన్ను ల రేషన్ బియ్యం కాకినాడ పోర్టు నుంచి పశ్చిమ ఆఫ్రి కాకు రెండు షిప్పులలో తరలిస్తుండగా జిల్లా కలెక్టర్ ఈ మాఫియాను అడ్డుకున్నారు.గత ఐదేళ్లుగా కాకినాడ పోర్టులో ఇది నిత్యకృత్యమైంది. అంతర్జాతీయ రేషన్ స్మగ్లర్లు, వైసీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు జగన్మో హన్‌రెడ్డి ఆదేశాలతో లక్షల టన్నుల రేషన్ బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేసి వేల కోట్లు కూడ బెట్టుకు న్నారని మండిపడ్డారు. ఒక్క రోజులో ఇక్కడి నుంచి 1100 లారీల బియ్యం అక్ర మంగా తరలిపోతోందం టే.. స్మగ్లింగ్ ఏ స్థాయిలో జరుగుతోందో అర్థం చేసు కోవచ్చున్నారు. మరో ఆశ్చర్యకరమైన విషయం ఏమి టంటే ఆ బియ్యం లారీలను తనిఖీ చేసేందుకు కేవలం 11 మంది సిబ్బంది మాత్రమే ఉన్నారు. వైసీపీ పాలన లో తనిఖీ సిబ్బందిని ఉద్దేశపూర్వకంగా తగ్గించడం జరి గిందని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణే స్వయంగా చెప్పారు. బియ్యం మాఫియాలో 16కంపెనీలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అధికారికంగా తెలుస్తుంద న్నారు. ఇందులో ఓ కంపెనీ కింగ్ పిన్ పాత్ర పోషి స్తోందని, అది వైసీపీకి చెందిన వారి కంపెనీ అని ప్రజలు చర్చించుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం రూ.43కు కిలో బియ్యాన్ని కొనుగోలు చేసి నిరుపేద కుటుంబాలకు రేషన్ రూపంలో పంపిణీ చేస్తుంటే ఈ బియ్యాన్ని కొంతమంది కిలోకు రూ.10నుంచి రూ.15 ఇచ్చి ఆఫ్రికా దేశాల్లో కిలో రేషన్ బియ్యం రూ.70 పైనే విక్రయిస్తున్నారని తెలిపారు. యాంకరేజీ పోర్ట్ నుంచి పశ్చిమ ఆఫ్రికాకు వెళ్లేందుకు సిద్ధమైన స్టెల్లా ఎల్ నౌకలో 640 టన్నుల బియ్యంతో పాటు అదే పోర్టులో మరో నౌక లోకి బియ్యం ఎక్కించేందుకు వెళుతున్న బార్జ్ ఐవీ 0073లో ఉన్న 1,064 టన్నుల బియ్యా న్ని కలెక్టర్ షాన్ మోహన్ గుర్తించినట్లు చెప్పారు.

**స్మగ్లింగ్ మాఫియాను అరికట్టేందుకు చర్యలు**

బియ్యం స్మగ్లింగ్ మాఫియా నెట్‌వర్క్‌ను కూకటి వేళ్లతో పెకిలించేందుకు కూటమి ప్రభుత్వం అన్ని రకా ల చర్యలు తీసుకుంటుంది. కాకినాడ పోర్టులో భద్రతా చర్యలు బలహీనంగా ఉంటే భవిష్యత్తులో ఆర్డీఎక్స్, మారణాయుధాలు, డ్రగ్స్ కూడా దిగుమతి అయ్యే అవ కాశం ఉంది. రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్‌కు కేంద్రంగా మార్చేసిందని మండిపడ్డారు. కూట మి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అక్రమంగా తర లిస్తున్న 51వేల టన్నుల రేషన్ బియ్యాన్ని అధికారులు, పౌరసరఫరాలశాఖ మంత్రి పట్టుకున్నారు. ఇంకా గుట్టుచప్పుడు కాకుండా కాకినాడ పోర్టు ద్వారా రేషన్ మాఫియా ఏ స్థాయిలో జరుగుతుందో అర్థం చేసుకో వచ్చు. కాకినాడ పోర్టును మాజీ ఎమ్మెల్యే తన కను సన్నల్లో శాసిస్తున్నాడు. రేషన్ మాఫియాకు ఆయన, ఆయన తండ్రి ఆధ్యులు. అంతర్జాతీయ స్మగ్లర్లతో చేతు లు కలిపి ఈ రాష్ట్రంలోకి డ్రగ్స్ దిగుమతి చేస్తున్నారని, గంజాయిని ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారని ప్రజల్లో చర్చ జరుగుతోంది. కాకినాడ పోర్టు ద్వారా గతంలో జరిగిన ప్రతి అవినీతి కార్యకలాపాలు, ప్రస్తు తం కొనసాగుతున్న అవినీతిని అరికట్టడానికి, నిందితు లపై చర్యలు తీసుకోవడానికి కూటమి ప్రభుత్వం ప్రత్యే క శ్రద్ధ పెట్టింది. స్మగ్లర్లు ఏస్థాయి వారైనా తప్పించు కోలేరని స్పష్టం చేశారు.

# ఇంత జాప్యం ఎందుకు?



- జగన్ అక్రమాస్తుల కేసుల పూర్తి వివరాలివ్వండి
- సీబీఐ, ఈడీకి సుప్రీంకోర్టు ఆదేశం
- రోజువారీ విచారణకు హైకోర్టు ఆదేశించినా ముందుకు కదలటం లేదు
- పెండింగ్‌లో ఉన్న డిశ్చార్జ్, వాయిదా పిటిషన్ల వివరాలు పట్టిక రూపంలో ఇవ్వాలి
- విచారణ ఈ నెల 13కు వాయిదా

ఢిల్లీ (చైతన్యరథం): వైసీపీ అధినేత జగన్‌కు భారీ షాక్ తగిలింది. జగన్‌పై నమోదైన అక్రమ ఆస్తుల కేసులకు సంబంధించి సుప్రీంకోర్టు సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. కేసుల విచారణలో ఇంత జాప్యానికి కారణాలేమిటని ప్రశ్నించింది. ఆయా అక్రమ ఆస్తుల కేసులకు సంబంధించిన పూర్తి వివరాలను తమకు రెండు వారాల్లోగా అందించాలని సీబీఐ, ఈడీలకు స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టు సహా.. సీబీఐ, ఈడీ కోర్టుల్లో ఉన్న డిశ్చార్జ్ పిటిషన్ల వివరాలు ఒక పట్టిక రూపంలో ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. కేసు విచారణకు ఈ నెల 13వ తేదీకి వాయిదా వేసింది.

జగన్ అక్రమాస్తుల కేసుల విచారణ ముందుకు సాగడం లేదని, విచారణను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని మాజీ ఎంపీ, ప్రస్తుత అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో సోమవారం జస్టిస్ అభయ్ ఎస్ ఓకా ధర్మాసనం విచారణ జరిపింది. వాదనల సందర్భంగా.. రోజువారీ పద్ధతిలో విచారణకు ఇప్పటికే తెలంగాణ హైకోర్టు ఆదేశించినట్లు ఇరుపక్షాల న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయినప్పటికీ విచారణ ఇన్నేళ్లపాటు ఎందుకు ఆలస్యమవుతోందని ధర్మాసనం ప్రశ్నించింది. నిందితులు రకరకాలుగా ఒకటి తర్వాత ఒకటిగా వేస్తున్న డిశ్చార్జ్ పిటిషన్ల కారణంగానే కేసులు ముందుకు సాగడం లేదని ఈ సందర్భంగా సీబీఐ, ఈడీ తరపు న్యాయవాదులు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

దీంతో సుప్రీంకోర్టు ఈ కేసుల వివరాలను రెండు వారాల్లో ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు, ప్రధానంగా జగన్ తరపు న్యాయవాదులు తెలంగాణ హైకోర్టులో దాఖలుచేసి.. ప్రస్తుతం విచారణ దశలో ఉన్న పిటిషన్ల వివరాలను తమకు అందించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అదే విధంగా ట్రయల్ కోర్టులో పెండింగ్ పిటిషన్ల వివరాలన్నీ కూడా ధర్మాసనం ముందు ఉంచాలని ఆదేశించింది. వాటిని పరిశీలించి తగు ఆదేశాలు ఇస్తామని తెలిపింది. హైకోర్టు ఆదేశించినప్పటికీ విచారణ వేగంగా జరగడం లేదంటే దీనిపై కచ్చితమైన నిర్ణయం తీసుకోవాల్సిందే అని సుప్రీంకోర్టు ధర్మాసనం అభిప్రాయ పడింది.

అయితే ఈ కేసును జనవరికి వాయిదా వేయాలని జగన్ మోహన్ రెడ్డి తరపు న్యాయవాది కోరగా.. అందుకు ధర్మాసనం నిరాకరిస్తూ రెండు వారాలకు మించి సమయం ఇవ్వలేమని స్పష్టం చేయడం గమనార్హం. ఈ నెల 13న విచారణ జరుపుతామని చెబుతూ ఆ రోజుకు తదుపరి విచారణను వాయిదా వేసింది. ఈ మొత్తం ప్రక్రియను ఆషామాషీగా(డోన్ట్ టేక్ ఇట్ లూజ్) తీసుకోవద్దని కూడా కోర్టు స్పష్టం చేయడం విశేషం.

కాగా గతంలో జగన్ ఏపీ సీఎంగా ఉన్నప్పుడు రఘురామకృష్ణ రాజు ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. సీజేఐగా జస్టిస్ సంజీవ్ కన్నా నియమితులైన తర్వాత ఆయన బెంచ్ ముందు ఈ కేసు విచారణకు వచ్చింది. అయితే ఆయన బెంచ్‌లో మరో న్యాయమూర్తి అయిన సంజయ్ కుమార్ ఈ పిటిషన్‌ను నాట్ బిఫోర్ మీ అనడంతో వాయిదా పడింది. దీంతో జస్టిస్ అభయ్ ఓకా నేతృత్వంలోని ధర్మాసనం ముందుకు సోమవారం విచారణకు వచ్చింది.

జగన్‌పై అక్రమాస్తుల కేసులు నమోదయ్యి పన్నెండేళ్లు దాటిపోయింది. ఆయన జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఒక్క కేసులో కూడా విచారణ ప్రారంభం కాలేదు. అప్పట్నుంచి కేసుల విచారణలు పెండింగ్ పడుతూనే ఉన్నాయి. ఈ కేసుల్లో నిందితులు అందరూ ఒకరి తర్వాత ఒకరు డిశ్చార్జ్ పిటిషన్లు వేస్తూనే పోతున్నారు . దీని వల్ల అసలు విచారణ ప్రారంభం కావడం లేదు. ఈ డిశ్చార్జి పిటిషన్లతోనే సమయం గడిచిపోతోంది. ఈ కేసుల్లో జగన్ కోర్టుకు హాజరు కావడం కూడా మానేశారు. దీనిపై సుప్రీంకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది తదుపరి విచారణలో ఖరారయ్యే అవకాశం ఉంది.

# భయపడొద్దు.. బాసటగా ఉంటాం

- వలస కార్మికులకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు భరోసా
- సౌదీలో చిక్కుకున్న శ్రీకాకుళం వాసులు
- ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పిన కేంద్రమంత్రి



శ్రీకాకుళం (చైతన్యరథం): బతుకుతెరువు కోసం సౌదీ అరేబియా దేశానికి వెళ్లి అక్కడ కష్టాలు అనుభవిస్తున్న శ్రీకాకుళం జిల్లాకు చెందిన వలస కూలీలకు అండగా ఉంటామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు భరోసా ఇచ్చారు. బాధితులం దర్నీ స్వదేశానికి తీసుకు వచ్చేలా విదే శాంగశాఖ ద్వారా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం, కంచిలి, సోంపేట, వజ్రపుకొత్తూరు, నంది గాంతోపాటు ఒడిశాలోని గంజాం జిల్లాకు చెందిన దాదాపు 30మంది వలస కార్మికు లు సౌదీ వెళ్లి అక్కడ చిక్కుకున్న విషయం తెలిసిందే. రెండు నెలలు పని చేసినా సంబంధిత యాజమాన్యం జీతాలు చెల్లిం చకపోవడంతో,గత నాలుగు రోజులుగా తిండి కూడా లేకపోవడంతో వారంతా అల్లాడిపోతున్నారు. బాధిత కుటుంబాల ద్వారా సమస్యను తెలుసుకున్న ఇచ్ఛాపు రం ఎమ్మెల్యే బెందాళం అశోక్... ఢిల్లీలో పార్లమెంటు సమావేశాల్లో ఉన్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దృష్టికి ఈ విషయం తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన.. బాధిత కార్మికులతో సోమవారం మాట్లాడారు. అందరినీ సురక్షితంగా స్వదే శానికితీసుకొచ్చేలా విదేశాంగశాఖ మంత్రి జైశంకర్‌ను ఒప్పిస్తానని తెలిపారు.అలాగే, సౌదీలోని భారత రాయబార కార్యాలయా నికి విషయం తెలియజేసి.. ఆహారం, ఇతర ఏర్పాట్లు చేస్తానని తెలిపారు. కేంద్రమంత్రి భరోసా ఇవ్వడంతో తమకు ఎంతో ఉపశమనం లభించిందని బాధితులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో
# భారీగా డాక్టర్ల పోస్టుల భర్తీ

- నోటిఫికేషన్లు విడుదల
- 280 సివిల్ అసిస్టెంట్ సర్జన్లు
- సెకండరీ హెల్త్‌లో మరో 97 మంది డాక్టర్లు
- 4 నుంచి 13 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు అవకాశం
- రెగ్యులర్ పోస్టులతో పాటు బ్యాక్‌లాగ్ పోస్టులు కూడా భర్తీ

అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్ల పోస్టుల భర్తీకి విడి విడిగా రెండు నోటిఫికేషన్లు జారీ అయ్యా యి. ప్రజారోగ్య కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ పరిధిలో.. ఏపీ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు 280సివిల్ అసిస్టెం ట్ సర్జన్ల ఖాళీల భర్తీకోసం ఒక నోటిఫికే షన్ విడుదల చేసింది. ఈ ఖాళీల్లో రెగ్యు లర్ ప్రాతిపదికన జరిగే నియామకాలతో పాటు బ్యాక్‌లాగ్ పోస్టులు కూడా కలిసి ఉన్నాయి.నోటిఫికేషన్ ప్రకారం, ఎంపికైన వారిని పీహెచ్‌సీలు/ఇతర వైద్య సంస్థల్లో నియమిస్తారు. అర్హత గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. http:apmsrb.ap.gov.in/msrb/ వెబ్‌సైట్ లో దరఖాస్తు ఫారం ఉంటుంది,డిసెంబర్ 4 నుంచి 13 వరకు దరఖాస్తుకు అవకాశం ఉంది.

**సెకండరీ ఆసుపత్రుల్లో మరో 97 డాక్టర్ పోస్టుల భర్తీ**

డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ (ఏపీవీ వీపీ) పరిధిలో 97సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్/సివిల్ అసిస్టెంట్ సర్జన్(జనరల్) ఖాళీలకోసం మరోనోటిఫికేషన్‌జారీ అయి ంది.వీటిలోనూ రెగ్యులర్,బ్యాక్‌లాగ్ పోస్టు లు కలిసి ఉన్నాయి. అర్హతలు, మార్గదర్శ కాలు http://apmsrb.ap.gov.in/msrb/, https://hmfw.ap.gov.in, https://cfw.ap.nic.in వెబ్‌సైట్‌లలో అందుబాటులో ఉన్నాయి.దరఖాస్తు ఫారం కూడా ఆన్‌లైన్‌లో ఉంటుంది,డిసెంబర్ 4 నుంచి 13వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

చైతన్యరథం

# రోడ్ల పనుల్లో నాణ్యత ముఖ్యం

- సంక్రాంతికి గుంతల రహిత రహదారులు
- మంత్రి బీసీ జనార్ధన రెడ్డి స్పష్టీకరణ



నరసరావుపేట (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖల మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గుంతల రహిత రహదారులే లక్ష్యంగా జరుగుతున్న మరమ్మతు పనులను తనిఖీ చేసేందుకు జిల్లాల్లో మంత్రి జనార్ధన్ రెడ్డి పర్యటిస్తున్నారు. ఇప్పటికే అన్నమయ్య, కడప జిల్లాల్లో పర్యటించిన మంత్రి.. సోమవారం పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం పెట్లూరివారిపాలెం వద్ద రోడ్ల మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్ల మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేయాలని, అదే సమయంలో నాణ్యత విషయంలో రాజీపడవద్దని అధికారులకు సూచించారు. ప్రభుత్వం, ముఖ్యమంత్రి రోడ్ల మరమ్మతులను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో క్షేత్రస్థాయి అధికారులు కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు, జిల్లా ఉన్నతాధికారులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**రాష్ట్ర వ్యాప్తంగా మరమ్మతులు**

సంక్రాంతి నాటికి గుంతల రహిత రోడ్ల లక్ష్యంలో భాగంగా రూ. 861 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మరమ్మత్తుల పనులు చేపట్టామని మంత్రి జనార్ధన్ రెడ్డి తెలిపారు. పల్నాడు జిల్లాలో రూ. 38.65 కోట్లతో 935 కిలోమీటర్ల మేర 133 మరమ్మత్తు పనులు ప్రారంభించారన్నారు. పల్నాడు జిల్లాలో రాజుపాలెం నుండి అమరావతి వరకు వున్న 44.60 కిలోమీటర్ల రహదారిని నాబార్డ్ సాయంతో రూ. 142.80 కోట్లతో రెండు లైన్ల రహదారిగా అభివృద్ధి చేసే పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. కృష్ణా నదిపై మాదిపాడు వద్ద భారీ వంతెన నిర్మాణానికి రూ. 60.54 కోట్లు మంజూరు చేయడంతో పాటు టెండరు ప్రక్రియ పూర్తయి, పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. సేతు బంధన్ పథకం ద్వారా బెల్లంకొండ - పిడుగురాళ్ళ మధ్య రూ. 51 కోట్లతో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు జరుగుతున్నాయన్నారు.

**పీపీపీ మోడల్‌లో ప్రతిపాదనలు**

గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రోడ్లు గుంతలమయంగా మారి, రాష్ట్రంలో అన్ని రహదారులు అధ్వాన్న స్థితికి చేరాయన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లించక పోవడంతో ఎక్కడికక్కడ పనులు నిలిచిపోయాయన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బిల్లులు దాదాపు రూ. 1000 కోట్ల మేర కూటమి ప్రభుత్వ వచ్చిన తరువాత చెల్లించటంతో కాంట్రాక్టర్లు పనులు తిరిగి ప్రారంభించారని మంత్రి తెలిపారు. అలాగే ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 3,300 కిలోమీటర్ల మేర పీపీపీ మోడల్‌లో రోడ్లను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసామని, ఫీజిబిలిటీ ఆధారంగా 4 లైన్ల రోడ్లను నిర్మిస్తామన్నారు.. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ సాయంతో రాష్ట్రంలో దాదాపు రూ. 76 వేల కోట్లతో జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయన్నారు.

**నాలుగు లైన్లుగా నరసరావుపేట - చిలకలూరిపేట రోడ్డు**

చిలకలూరిపేట నియోజకవర్గంలోని నరసరావుపేట - చిలకలూరిపేట రోడ్డును మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పరిశీలించారు. అనంతరం స్థానిక యడవల్లి గ్రామ టీడీపీ కార్యాలయంలో పార్టీ నేతలు కార్యకర్తలతో మంత్రి మాట్లాడారు. స్థానిక ప్రజలు నరసరావుపేట - చిలకలూరిపేట రోడ్డు విస్తరణ అంశాన్ని మంత్రి దృష్టికి తీసుకురాగా.. సానుకూలంగా స్పందించారు. నరసరావుపేట - చిలకలూరిపేట మధ్య ఉన్న రోడ్డును 4 లైన్ల రహదారిగా మార్చేందుకు ప్రభుత్వం ప్రతిపాదనలను సిద్ధం చేసిందన్నారు. ఈ మార్గం రాయలసీమ వాసులకు కూడా ఉపయోగకరంగా ఉంటుందని, దీని వల్ల రాయలసీమకు దూరం కూడా తగ్గుతుందన్నారు. అతి త్వరలోనే ఈ రోడ్డు విస్తరణ పనులు చేపడతామని స్థానికులకు మంత్రి హామీ ఇచ్చారు.

## సజ్జల భార్గవ్‌రెడ్డికి సుప్రీంలో చుక్కెదురు

ఢిల్లీ: వైసీపీ సోషల్ మీడియా మాజీ కన్వీనర్ సజ్జల భార్గవరెడ్డికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఆయన పిటిషన్‌ను స్వీకరించేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. విజ్ఞప్తులు ఏమైనా ఉంటే హైకోర్టు ముందే చెప్పుకోవాలని స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై నమోదైన కేసుల్లో తనపై ఉన్న ఎస్ఐఆర్‌లను కొట్టివేయాలని ఇటీవల భార్గవరెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించేందుకు జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం సోమవారం నిరాకరించింది.

సజ్జల భార్గవరెడ్డి తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్, ఏపీ ప్రభుత్వం తరపున మరో సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా వాదనలు వినిపించారు. పాత విషయాలకు కొత్త చట్టాల ప్రకారం కేసులు పెడుతున్నారని కపిల్ సిబల్ చెప్పగా.. చట్టాలు ఎప్పటివనేది కాదని.. మహిళలపై చేసిన అసభ్య వ్యాఖ్యలు పరిగణలోకి తీసుకోవాలని లూథ్రా వాదించారు. ఈ వ్యవహారంలో భార్గవరెడ్డి కీలక సూత్రధారి అని.. ప్రస్తుత దర్యాప్తునకు కూడా సహకరించడం లేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీంకోర్టు ముందు చాలా విషయాలు గోప్యంగా ఉంచారన్నారు.

దుర్భాషలు ఉపయోగించే ఎవరైనా చట్టపర పరిణామాలను ఎదుర్కోవాల్సిందేనని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఏపీ హైకోర్టును ఆశ్రయించేందుకు భార్గవ్‌రెడ్డికి ధర్మాసనం రెండు వారాల సమయమిచ్చింది.

## విజయవాడ, విశాఖ మెట్రోకు పచ్చజెండా

- తొలిదశ డీపీఆర్‌లకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం



అమరావతి (చైతన్యరథం): విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుల మొదటి దశ సవివర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్)లను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. విశాఖలో తొలి దశలో 46.23 కి.మీల మేర మూడు కారిడార్లు నిర్మించాలని నిర్ణయించింది. విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది వరకు దాదాపు 34.4 కి.మీల మేర ఒకటో కారిడార్, గురుద్వార్ నుంచి పాత పోస్టాఫీస్ వరకు (5.08కి.మీల మేర) రెండో కారిడార్, తాటిచెట్ల పాలెం నుంచి చినవాల్తేరు వరకు (6.75కి.మీల మేర) మూడో కారిడార్ నిర్మాణం చేపట్టనుంది. తొలి దశలో మొత్తంగా రూ.11,498 కోట్లు వ్యయం అవుతుందని అంచనా. విశాఖలోని మెట్రో రైల్ ప్రాజెక్టు రెండో దశలో కొమ్మాది నుంచి భోగాపురం విమానాశ్రయం వరకు 30.67కి.మీల మేర నాలుగో కారిడార్‌గా నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది.

**విజయవాడలో..**

మరోవైపు, విజయవాడ మెట్రో రైల్ డీపీఆర్‌కు సైతం రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీన్ని మొదటి దశలో (కారిడార్ 1ఎ, 1బిగా) మొత్తంగా 38.4 కి.మీ మేర నిర్మాణం చేపట్టాలని భావిస్తోంది. దీనికి సంబంధించిన డీపీఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వానికి మెట్రో రైల్ కార్పొరేషన్ సమర్పించింది. దీనికి ఆమోదం తెలుపుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టును మొత్తంగా రూ.11,009 కోట్ల వ్యయంతో కారిడార్ 1 ఎ, బీగా నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. భూసేకరణ కోసం రూ.1,152 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరించేలా డీపీఆర్ సిద్ధం చేశారు. విజయవాడ మెట్రోలో రెండో దశలో భాగంగా మూడో కారిడార్‌ను దాదాపు 27.75కి.మీ మేర నిర్మించాలని భావిస్తున్నారు. 1ఏ కారిడార్లో భాగంగా గన్నవరం నుంచి పండిట్ నెహ్రూ బస్ స్టాండ్ వరకు ఒక కారిడార్, 1 బీలో భాగంగా పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి పెనమలూరు వరకు మరో కారిడార్ నిర్మిస్తారు. తరువాత రెండో దశలో పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి అమరావతి వరకు మూడో కారిడార్‌ను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే ఈ ప్రాజెక్టులను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసింది. ఈ మేరకు విశాఖ, విజయవాడ నగరాల్లో మెట్రో రైల్ ప్రాజెక్టులకు సంబంధించి డీపీఆర్‌ను ఆమోదిస్తూ పురపాలక శాఖ కార్యదర్శి కన్నబాబు ఉత్తర్వులు జారీచేశారు.

## డ్రోన్ స్టార్టప్‌లకు రూ.5 లక్షల ప్రోత్సాహకాలు

- దేశానికి డ్రోన్ క్యాపిటల్‌గా ఏపీ
- ఈ రంగంలో అపార అవకాశాలు
- యువత అందింపుచ్చుకోవాలి
- ఏపీ డ్రోన్ కార్పొరేషన్ సీఎండీ కే దినేష్ కుమార్ పిలుపు



అమరావతి (చైతన్యరథం): డ్రోన్ రంగంలో స్టార్టప్‌లు పెట్టడానికి ముందుకొచ్చే యువతకు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల వరకు ప్రోత్సాహకాలు ఇస్తుందని, ఈ అవకాశాన్ని యువత అందిపుచ్చుకోవాలని ఏపీ డ్రోన్స్ కార్పొరేషన్ సీఎండీ కే దినేష్ కుమార్ పిలుపు ఇచ్చారు. సోమవారం విజయవాడ శివారులోని ధనేకుల ఇంజనీరింగ్ కళాశాలలో - అడ్వాన్స్‌డ్ అటల్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామం ఆన్ ఏ డీప్ డైవ్ ఇన్‌టూ అటానమస్ వెహికల్ థియరీ టు ప్రాక్టీస్ .. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పన్నెండు రోజుల పాటు జరిగే ఈ శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో డ్రోన్ రంగం కీలక రంగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. దేశానికి డ్రోన్ క్యాపిటల్‌గా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పించారన్నారు. ఆ దిశగా ఇప్పటికే డ్రోన్ రంగంలో ఏపీ ముందుకు వెళుతోందన్నారు. డ్రోన్ తయారీ, సేవల రంగంలో యువతకు, సాంకేతిక విద్యార్థులకు అపారమైన అవకాశాలున్నాయన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎదురు చూస్తున్నాయని, యువత వాటిని అందిపుచ్చుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డ్రోన్స్ తయారీ రంగంలో పరిశ్రమలు పెట్టడానికి ముందుకొచ్చే వారికి వారి 20 శాతం మేర రాయితీ ఇస్తున్నామని తెలిపారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు వద్ద 300 ఎకరాల విస్తీర్ణంలో రాష్ట్ర ప్రభుత్వం డ్రోన్ హబ్‌ను ఏర్పాటు చేయబోతోందన్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా డ్రోన్ రంగంలో, డ్రోన్ల వినియోగంలో అనూహ్యమైన మార్పులు వచ్చాయని, సాంకేతిక రోజురోజుకూ కొత్త పుంతలు తొక్కుతూ ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా చూడటంలో డ్రోన్లు కీలకపాత్ర పోషించబోతున్నాయన్నారు. దీంతో ఈ రంగంలో అవకాశాలు పుష్కలంగా లభించబోతున్నాయని తెలిపారు. సాంకేతిక విద్యా సంస్థలు కూడా డ్రోన్ రంగంలో వస్తున్న అత్యాధునిక సాంకేతిక పరిణామాల గురించి వివరించాలని కోరారు. ఈ దిశగా విద్యార్థులకు డ్రోన్లపైన తర్ఫీదు ఇవ్వడానికి ముందుకొచ్చే విద్యా సంస్థలకు కావాల్సిన సహకారం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఐటీఐ, పాలిటెక్నిక్‌ల్లో డ్రోన్లకు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు ఏర్పాటు చేస్తున్నామని, అలాగే డ్రోన్ల సాంకేతిక వినియోగంపై నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వీటన్నిటినీ యువత, సాంకేతిక విద్యార్థులు, సాంకేతిక విద్యాసంస్థలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఐటీ గౌహతి సెంటర్ ఆఫ్ డ్రోన్ టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ ప్రదీప్, ధనేకుల ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ ధనేకుల రవీంద్రనాథ్ ఠాకూర్, కార్యదర్శి భవానీ ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ రవి కడియాల, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బకాయిలపై తేలని పంచాయితీ

- విభజన అంశాలపై ముగిసిన సీఎస్‌ల భేటీ



అమరావతి (చైతన్యరథం): ఏపీ పునర్‌విభజన అంశాలపై చర్చించేందుకు నిర్వహించిన తెలుగు రాష్ట్రాల చీఫ్ సెక్రటరీ (సీఎస్)ల కమిటీ సమావేశం ముగిసింది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సీఎస్‌లు నీరబ్ కుమార్ ప్రసాద్, శాంతికుమారి నేతృత్వంలో ఉన్నతాధికారుల కమిటీ మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో సోమవారం దాదాపు రెండు గంటల పాటు సమావేశమై మూడు అంశాలపై అంగీకారానికి వచ్చినట్లు సమాచారం. విద్యుత్ బకాయిల అంశంపై పంచాయితీ మాత్రం ఎటూ తేలలేదు. రూ.861 కోట్ల మేర లేబర్ సెస్‌ను ఏపీ - తెలంగాణల మధ్య పంపకానికి అంగీకారం కుదిరింది. పన్నుల పంపకాలపై ఇరు రాష్ట్రాల శాఖల అధికారులు సమావేశమై ఓ నిర్ణయానికి రావాలని అభిప్రాయపడినట్లు సమాచారం. 9, 10 షెడ్యూల్ సంస్థల ఆస్తులు, అప్పుల పంపకాల అంశమూ తేలలేదు. ఉద్యోగుల మార్పిడి పైనా సీఎస్‌ల కమిటీ సమావేశంలో సుదీర్ఘ చర్చ జరిగింది. ఎక్సైజ్ శాఖకు తెలంగాణ చెల్లించిన రూ.81 కోట్ల బకాయిల అంశం పరిష్కారమైంది. అదనంగా ఇచ్చిన రూ.81 కోట్లు తిరిగి చెల్లించినట్లు ఏపీ తెలిపింది. డ్రగ్స్ నివారణపై సంయుక్త కమిటీ వేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఇందుకోసం పోలీస్, ఎక్సైజ్ శాఖలతో సంయుక్త కమిటీ వేయాలని నిర్ణయానికి వచ్చారు. మరో రెండు అంశాలపైనా సీఎస్‌ల కమిటీ సమావేశంలో ఏకాభిప్రాయం కుదిరినట్లు సమాచారం. విభజన అంశాలపై చర్చించేందుకు మరోసారి భేటీ కావాలని సీఎస్‌లు నిర్ణయించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం



ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ వ్యాఖ్యానించారు. సోమవారం విశాఖలో నిర్వహించిన ప్రజా దర్బార్‌కి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. వీఎంఆర్డీఏ కార్యాలయంలోని మూడవ అంతస్తు సమావేశ మందిరంలో జరిగిన ప్రజాదర్బార్‌లో పలువురు అధికారులతో కలిసి ప్రణవ్ గోపాల్ వినతులు స్వీకరించారు. బాధితులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే ఆయా అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని ఆదేశించారు. వైసీపీ హయాంలో జరిగిన భూదోపిడిపైనే పెద్దఎత్తున ఫిర్యాదులు వచ్చాయని, విశాఖలోని విలువైన భూములను వైసీపీ నేతలు దోచుకున్నారని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై నిత్యం ప్రజాదర్బార్ నిర్వహిస్తామని ప్రజలు స్వయంగా వచ్చి తమ సమస్యలపై వినతిపత్రాలు అందించాలని ప్రణవ్ గోపాల్ కోరారు.

ఈ కార్యక్రమంలో వీఎంఆర్డీఏ అధికారులు భవానీ శంకర్, శిల్ప, హరిప్రసాద్, శివానీ, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి టీడీపీ పరామర్శ

పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మండల పరిషత్తు ఉపాధ్యక్షురాలు బెవర హేమలత భర్త బెవర రాజగోపాలరావు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఈ బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు తెదేపా రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామమల్లికానాయుడు సోమవారం మధ్యాహ్నం ఆ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. హేమలతను, ఆమె కుటుంబసభ్యులతో మాట్లాడి ఓదార్చారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు పెంకి వేణుగోపాలనాయుడు, నాయకులు రామ్మోహననాయుడు, విశ్వేశ్వరరావు, రాజశేఖరరావు, మనోహరరావు, పకీరునాయుడు పాల్గొన్నారు.

# గిరిప్రతిభ ఉచిత డీఎస్సీ కోచింగ్ ప్రారంభం

◆ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి




విజయనగరం (చైతన్యరథం): సాధించాలనే సంకల్పం బలంగా ఉంటే... విశ్వం మొత్తం మనకు అనుకూలంగా మారుతుందని స్త్రీ,శిశుసంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. సోమవారం ఐటీడీఏ సామాజిక భవనంలో "గిరిప్రతిభ" ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 16500 పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నామని అన్నారు. ఏటా జాబ్ క్యాలెండర్ పేరుతో వైసీపీ నాయకుడు జగన్ నిరుద్యోగులను మోసం చేశారని మండిపడ్డారు. చదువుకున్న యువత ఉద్యోగాలు లేక ఇతర రాష్ట్రాలకు తరలిపోయారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగుల ఆశలు చిగురించాయన్నారు. తమ ప్రభుత్వంలో నిర్వహిస్తున్న డీఎస్సీ శిక్షణ కోసం వేలాది మంది నిరుద్యోగులు పోటీ పడుతున్నారని, వారికి అన్నివిధాలుగా సహకరించేందుకు ఆయా నియోజకవర్గ పరిధిలో ప్రత్యేక శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గిరిప్రతిభ ఉచిత శిక్షణతో పాటు ఉచిత భోజన సౌకర్యం కూడా కల్పిస్తున్నామని పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మంత్రి సంధ్యారాణి కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడలలో ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు ఆమె బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీయే కూటమి నేతలు పాల్గొన్నారు.

# వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ

విశాఖపట్నం (చైతన్యరథం): భీమిలి నియోజకవర్గానికి చెందిన నలుగురు వికలాంగులకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎం.వి.పి. కాలనీలోని ఆయన నివాసంలో సోమవారం మూడు చక్రాల సైకిళ్లు అందజేశారు. ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న రూ.6 వేల పెన్షన్ స్థానంలో రూ.15 వేల పెన్షన్ మంజూరు చేయించాలన్న లబ్దిదారుల విజ్ఞప్తికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకు వెళతానని హామీ ఇచ్చారు. మంత్రి నారా లోకేష్ తమ సమస్యను విని, అందుకు స్పందనగా మూడు చక్రాల సైకిళ్లు పంపించారని లబ్దిదారులు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో లోకేష్ ఎప్పుడూ ముందుంటారని ఎమ్మెల్యే ప్రశంసించారు. రీసు సాయి, చిన్న, సంధ్య, సురపల్లి అప్పారావులకు ఈ సైకిళ్లు అందించారు. కార్యక్రమంలో రంగనాథ్, టీడీపీ నాయకులు డి.ఎ.ఎన్. రాజు, అంగటి రాము, బి.ఆర్.బి.నాయుడు, కర్రి శ్రీనివాసరావు, చందక అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



# రక్షించండి మహాప్రభో!

- సౌదీలో సిక్కోలు యువకుల ఆర్తనాథాలు
- ఏజెంట్ చేతిలో మోసపోయిన తమను ఆదుకోవాలని వేడుకోలు



పలాస/ సౌదీ (చైతన్యరథం): ఉపాధి కోసం సౌదీ అరేబియా వెళ్లిన సిక్కోలు యువకులు.. అక్కడ సక్రమంగా జీతాలు అందక పడరాని పాట్లు పడుతున్నారు. చేతిలో డబ్బులు లేక.. తినేందుకు తిండి దొరక్క అల్లాడిపోతున్నారు. అక్కడి నుంచి తమకు విముక్తి కల్పించాలని, స్వదేశానికి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ మేరకు వారి ఆవేదనను ఓ వీడియో రూపంలో సామాజిక మాధ్యమాల ద్వారా కుటుంబ సభ్యులకు పంపించారు. దేశం కాని దేశంలో తమ పిల్లలు పడుతున్న ఇబ్బందులను ఆ వీడియోలో చూసి కుటుంబ సభ్యులు తల్లడిల్లిపోతున్నారు. శ్రీకాకుళం జిల్లాలోని పలాస, ఇచ్ఛాపురం, టెక్కలి నియోజకవర్గాలకు చెందిన 30మంది యువకులు ఉపాధి కోసం నాలుగు నెలల కిందట సౌదీఅరేబియా దేశం వెళ్లారు. వీరంతా వజ్రపుకొత్తూరు మండలం పూండి, ఇచ్ఛాపురానికి చెందిన ఏజెన్సీలకు సొమ్ములు చెల్లించి.. సౌదీ అరేబియా వెళ్లారు. అక్కడ ఓ కంపెనీలో ఉద్యోగానికి చేరారు. నాలుగు నెలలు గడుస్తున్నా ఆ కంపెనీ జీతాలు చెల్లించలేదు. దీంతో డబ్బులు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని యువకులు వాపోయారు. ఓ వీడియో ద్వారా తమ ఆవేదనను కుటుంబ సభ్యులకు పంపారు. 'ఇక్కడ సరైన వసతి, భోజన సదుపాయం లేదు. కంటినిండా నిద్ర పట్టడం లేదు. మా దగ్గర డబ్బులు తీసుకుని విదేశానికి పంపించిన ఏజెన్సీలను అడిగితే.. తమకు సంబంధం లేదని చెబుతున్నారు. విదేశాలకు పంపడం వరకే తమ బాధ్యత అంటున్నారు. జీతాల కోసం కంపెనీ ప్రతినిధులను ప్రశ్నించినా సరైన సమాధానం రావడం లేదు. కనీసం మమ్మల్ని ఇండియా పంపించేయండి అడగ్గా.. 10వేల దినారులు(సౌదికరెన్సీ) చెల్లిస్తేనే పంపిస్తామని చెబుతున్నారు. చేతిలో డబ్బులు లేక ఇక్కడ నుంచి ఎలా బయటపడాలో తెలియడం లేదు' అని కన్నీటి పర్యంతమయ్యారు. తమను ఇబ్బందుల నుంచి రక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వారి ఇబ్బందులను వీడియోలో చూసిన తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.

ఇటీవల విదేశీ ఉద్యోగాల పేరిట మోసపోతున్న అనేక సంఘటనలు వెలుగుచూస్తున్నా.. నకిలీ ఏజెన్సీలపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి సౌదీలో ఇబ్బందులు పడుతున్న యువకులను స్వదేశానికి తీసుకువచ్చేలా ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నకిలీ కంపెనీలలో ఉద్యోగాలు ఇచ్చిన ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## నేలవాలిన వరిపైర్లు.. రైతున్నల అగచాట్లు

విజయనగరం (చైతన్యరథం): ఫెయింజల్ తుపాను ప్రభావంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. రెల్లరాల్చు, కత్తెర పురుగుల కారణంగా ఇప్పటికే దెబ్బతిన్న వరి రైతుకు మళ్లీ కష్టమొచ్చింది. పలుచోట్ల పెద్దఎత్తున పంట నేలవాలింది. భోగాపురం, చీపురుపల్లి, గరివిడి, బలిజిపేట, రాజాం, బొబ్బిలి, భామిని, పార్వతీపురం, పూసపాటిరేగ, గంట్యాడ తదితర మండలాల్లో ప్రభావం కనిపించింది. పలుచోట్ల ధాన్యం తడిసిపోయింది. మరోవైపు పూసపాటిరేగ, భోగాపురం మండలాల్లోని తీర ప్రాంతాల్లో అలజడి నెలకొంది. సముద్రం ఉప్పొంగుతుండడంతో మూడో తేదీ వరకు మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.



## మన్యంలో భిన్నమైన వాతావరణం



చింతపల్లి (చైతన్యరథం): ఆంధ్రాకశ్మీర్ లంబసింగిలో తుపాను ప్రభావంతో భిన్నమైన వాతావరణం నెలకొంది. మంచు తగ్గినా చలి తీవ్రత మామూలుగానే ఉంది. ఉదయం, సాయంత్రం వేళల్లో మంచుతో కూడిన తేలికపాటి జల్లులు కురుస్తున్నాయి. ఒక్కోసారి వర్షం పడి తగ్గిన వెంటనే పొగమంచు అలుముకుంటోంది. పర్యాటకులు సైతం తక్కువగా పర్యటనకు వస్తున్నారు. చింతపల్లిలో సోమవారం ఉదయం 19.4 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదుకాగా 6.0 మి.మీ. వర్షపాతం నమోదైనట్టు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ అప్పలస్వామి తెలిపారు.

# వైసీపీ భూ కబ్జాలను వెలికి తీస్తాం : గోరంట్ల

తూర్పుగోదావరి (చైతన్యరథం): ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... గత నెలలో జరిగిన అసెంబ్లీ సమావేశాలు అర్ధవంతంగా ముగిశాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కబ్జాలను వెలికి తీస్తామని వివరించారు. సమగ్ర విచారణ జరిపి కఠినమైన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. దీనికోసం ప్రత్యేకంగా ల్యాండ్ గ్రాబింగ్ చట్టం తయారు చేసినట్లు చెప్పారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు కఠినమైన చట్టాలు తీసుకువచ్చామన్నారు.



# వైసీపీ దోపిడీకి ప్రత్యక్ష సాక్ష్యం !

కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలంలోకి కొమరగిరి ప్రాంతంలోని జగనన్న కాలనీలోకి సముద్ర జలాలు చేరాయి. గత వైసీపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమం పేరిట ప్రజలను నిలువునా ముంచిందనడానికి ఇదే నిదర్శనం. ఇక్కడ 16 వేల మందికి ఇళ్ల స్థలాలు కేటాయించారు. లోతట్టు ప్రాంతం కావడం, సముద్రానికి ఆనుకొని ఉండటంతో లబ్ధిదారులు వాటిపై ఆసక్తి చూపలేదు. అప్పటి ప్రభుత్వ ఒత్తిడితో కొంతమంది నిర్మాణాలు చేపట్టారు. తుపాను కారణంగా ఈ కాలనీ ముందుభాగం సముద్ర జలాలతో నిండిపోయింది.



# రైతులను కలవరపెడుతున్న ఫెంగల్ తుఫాన్

ఏలూరు (చైతన్యరథం): తుఫాన్ ప్రభావంతో ఈదురు గాలులు వర్షానికి వందలాది ఎకరాల్లో కోతకు సిద్ధంగా ఉన్న వరి నేలవాలింది. మాసూలు చేసిన ధాన్యం రాశులు తడిచి మొలక వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

పంట చేతికందే తరుణంలో వేలాది ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లింది. ముదినేపల్లి, కలిదిండి, కైకలూరు మండలాల్లో జిల్లా వ్యసాయాధికారులు పర్యటించి ధాన్యం రాశులు పరిశీలించారు.



బరకాలతో కప్పి ఉంచిన ధాన్యం పరిశీలించి రైతులకు సూచనలు ఇచ్చారు. కోరుకొల్లులో పంట పొలాల్లో ధాన్యపు రాశులను తరలించడం కష్టతరమైతే రాశులపై పరదాలు కప్పి ఉంచాలన్నారు. వరి కోతలు తాత్కాలికంగా నిలుపుదల చేయాలన్నారు. రహదారులపై ధాన్యాన్ని ఆరబెట్టవద్దన్నారు. చింతలపూడి, మండలంలో 1224 రకం వరి పంట కోత దశకు రాలేదు.

మాసూళ్లయిన చోట్ల పలు గ్రామాల్లో ధాన్యం రాశులపై బరకాలు కప్పి రైతులు కాపలా ఉంటున్నారు. పోలవరం మండలంలో గూటాల, కొత్త పట్టిసీమ, పట్టిసీమ, పోలవరం, ప్రగడపల్లి, వింజరం, ఇటుకలకోట, ఎల్ఎన్డీ.పేట, కోండ్రుకోట గ్రామాలలో రైతులు పంట ఒబ్బిడి చేసుకునే పనిలో ఉన్నారు. కొంతమంది రైతులు అయిన కాడికి ధాన్యం విక్రయిస్తున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నిక ఓటరు స్లిప్పుల పంపిణీ

ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి సోమవారం నుంచి ఇంటింటికీ ఓటరు స్లిప్పులు పంపిణీ చేపట్టామని అమలాపురం తహశీల్దారు జీడీ కిశోర్‌బాబు పేర్కొన్నారు. ఉపాధ్యాయ, జిల్లా సంఘాల నాయకులతో ఆదివారం ఆయన కార్యాలయంలో సమావేశం నిర్వహించామన్నారు. ఎస్టీయూ జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు పోతంశెట్టి దొరబాబు, సరిదే సత్యపల్లంరాజు పలు అంశాలను ప్రస్తావించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఓటరు జాబితా కొత్తది రావడం వల్ల సీరియల్ నంబర్లు మారినట్టు వివరించారు. ఎవరికైనా ఓటరు స్లిప్పు ఇంటికి అందకపోతే తహసీల్దారు కార్యాలయంలో పొందవచ్చన్నారు. ఓటరు స్లిప్పు లేకపోయినా జాబితాలో పేరు ఉన్నట్టయితే గుర్తింపు కార్డు తెచ్చుకుని ఓటు వేయవచ్చన్నారు.

ఈ ఏడాది మేనెలలో ఎన్నికల విధులు నిర్వహించిన సిబ్బందికి 12, 13 తేదీలకు మాత్రమే డ్యూటీ సర్టిఫికెట్ ఇచ్చారని దొరబాబు తెలిపారు. 14వ తేదీన కూడా విధులు నిర్వహించినందున డ్యూటీ సర్టిఫికెట్ అందించాలని కోరారు.

## సాగునీటి సంఘాలను మరింత బలోపేతం చేయాలి



సాగునీటి సంఘాలను మరింత బలోపేతం చేసుకుని ఆయకట్టు రైతాంగానికి అన్ని విధాలుగా తోడ్పాటునందించేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు పిలుపునిచ్చారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ నేతలు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న సాగునీటి సంఘాల ఎన్నికల్లో రైతుల సంక్షేమం కోసం పాటుపడే వారిని గెలిపించుకోవాలన్నారు. పార్టీ శ్రేణులంతా అధిష్ఠానం నిర్ణయం మేరకు ముందుకు సాగాలన్నారు.

అనంతరం రాష్ట్ర రోడ్లు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నదన్నారు. గత ప్రభుత్వం అన్ని రంగాలను నిర్వీర్యం చేస్తే వాటన్నింటిని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ సరి చేస్తున్నారన్నారు. టీడీపీ సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని అధిగమించేందుకు మరింత ఉత్సాహంగా ముందుకు సాగాలన్నారు.

ఈ సందర్భంగా యాదవ కార్పొరేషన్ డైరెక్టరుగా నియమితులైన దూళి రంగనాయకులును ప్రగడ నాగేశ్వరరావు, పప్పల చలపతిరావులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్, జిల్లా నేతలు ఆదారి మంజు, కొలుకులూరి విజయ్‌బాబు, రాజాన సూర్యనాగేశ్వరరావు, సర్పంచ్ ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, నేతలు గొర్లె నానాజీ, ఆదారి రమణబాబు, గొన్నాబత్తుల శేషు, రాజాన వెంకునాయుడు, బొద్దపు రమణ, కరణం రవి, నమ్మి రమణ, సుబ్బయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రి నుంచి దేశ రాజధానికి ఎయిర్ బస్సు




రాజమహేంద్రవరం (చైతన్యరథం): కేవలం రెండు గంటల్లోనే రాజమహేంద్రవరం నుంచి ముంబైకి వెళ్లవచ్చని రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాజమహేంద్రవరం (మధురపూడి) విమానాశ్రయం నుంచి గత ఆదివారం సాయంత్రం 6.30 గంటలకు తొలిసారిగా ముంబైకి నేరుగా విమాన సర్వీసును ప్రారంభించారు. ఎయిర్ బస్సు సర్వీసుతో రాజమహేంద్రవరం, ముంబైకి మధ్య దూరం తగ్గిందన్నారు. ఈ నెల 12 నుంచి న్యూఢిల్లీకి ఇక్కడ నుంచి విమాన సర్వీసు ఆరంభమవుతుందన్నారు. కేంద్ర మంత్రి రామ్మో హనాయుడు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పట్టుదలతో ఎయిర్‌బస్ సర్వీసును వేశారన్నారు. ఎయిర్‌పోర్టు డైరెక్టర్ జ్ఞానేశ్వరరావు మాట్లాడు తూ ప్రతి రోజూ సాయంత్రం 4.50 గంటలకు ముంబై నుంచి బయలుదేరి రాజ మహేంద్రవ రం ఎయిర్‌పోర్టుకు 6.45 గంటలకు చేరుతుంద న్నారు. ఈ ఎయిర్‌బస్సు రాత్రి 7.15 గంటలకు ఇక్కడ నుంచి తిరిగి బయలుదేరి రాత్రి 9.05 గంటలకు ముంబై చేరుకుంటుందని చెప్పారు. తొలిరోజు అరగంట ఆలస్యంగా ఎయిర్‌బస్ వచ్చి నట్టు చెప్పారు. ముంబై, రాజమహేంద్రవరం మధ్య కేవలం గంట 50 నిమిషాల ప్రయాణం ఉంటుందన్నారు. తొలిరోజు ముంబై నుంచి 172 మందితో రాజమహేంద్రవరం వచ్చిందని చెప్పా రు. తిరిగి ఈ ఎయిర్‌బస్సులో 120 మంది ముంబై వెళ్లారని తెలిపారు.

ఈనెల 12వ తేదీ నుంచి రాజమహేంద్రవరం నుంచి నేరుగా న్యూఢిల్లీకి ఇండిగో విమాన సర్వీసు ఆరంభమవు తుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బత్తుల బలరామకృష్ణ గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆదిరెడ్డి వాసు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ముప్పిడి వెంక టేశ్వరరావు, రుడా చైర్మన్ బొద్దు వెంకటరమణ చౌదరి, బీజేపీ నేతలు నీరుకొండ వీరన్నచౌదరి, జవ్వాది లక్ష్మీనారాయణలు ఉన్నారు.

# తైవాన్ కంపెనీల సహాయసహకారాలు కావాలి

భారతదేశంలోని తైపీ ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ తైవానీస్ రాయబారీ బౌషన్ గేర్‌తో విశాఖ ఎంపీ శ్రీభరత్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తైవాన్ కంపెనీలతో సహాయసహకారాల గురించి క్లుప్తంగా చర్చించారు. పరిశ్రమ సంసిద్ధత, రాజకీయ నిబద్ధత మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం వ్యాపారాన్ని వేగవంతం చేయడంపై దృష్టి పెట్టడాన్ని కూడా ఎంపీ శ్రీభరత్ ముఖ్యంగా ప్రస్తావించారు. ఇది ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణాన్ని పెంపొందించే దిశగా ఉంది అని మరియు ఇది రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని చూస్తున్న కంపెనీలకు మరియు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ఎలా ప్రయోజనం పొందగలదో విశాఖ ఎంపీ శ్రీభరత్ వివరించారు.



# పవన్ లేకపోతే నేను లేను : దుర్గేష్

జనసేన అధినేత పవన్‌కల్యాణ్ లేకుంటే తాను మంత్రిని అయ్యేవాడినే కాదని, తనను మంత్రిగా నిలబెట్టడానికి ప్రధాన కారకులు ఆయనేనని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమర్థవంతమైన వ్యక్తి అని, ఆయన బృందంలో పనిచేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆదివారం రాజమహేంద్రవరంలోని కాపు సంక్షేమ సేవాసంఘం ఆధ్వర్యాన జరిగిన కాపు కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయిక- వనసమారాధన కార్యక్రమంలో దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో నిడదవోలు నియోజకవర్గానికి వెళ్లమనడంతో అక్కడికి వెళ్లలా? వద్దా? అని సంశయించానన్నారు. అదే సమయంలో ఇక్కడి సామాజికవర్గ సోదరులు, మిత్రులు తామంతా అక్కడికి వచ్చి సపోర్టు చేస్తామంటూ ఎంతో ప్రోత్సహించారన్నారు.

# మిర్జా మొహమ్మద్ ఆలీ కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవినేని



- అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ

పామర్రు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ వీరాభిమాని మిర్జా మొహమ్మద్ అలీ మృతి బాధాకరమని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరావు వ్యాఖ్యానించారు. పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్‌రాజా, గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తెలుగుదేశంపార్టీ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తిలతో కలిసి సోమవారం కృష్ణాజిల్లా పమిడిముక్కల మండలం అలినకీపాలెం గ్రామంలో ఆలీ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలీ పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తగా, నాయకుడిగా తెలుగుదేశంపార్టీకి అంకిత భావంతో పనిచేశారని అన్నారు. ఎప్పుడూ పసుపు రంగు దుస్తులు ధరిస్తూ పార్టీ ప్రతి కార్యక్రమానికి క్రమం తప్పకుండా హాజరయ్యే అలీ లేని లోటు పూడ్చలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు : తంగిరాల సౌమ్య



కంచికచర్ల (చైతన్యరథం): రాష్ట్ర ప్రజలు జగన్ హయాంలో చాలా ఇబ్బందులు పడ్డారన్నారని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు పెడుతోందని ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. సోమవారం నాడు కంచికచర్ల - జుజ్జూరు రోడ్డు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక సీఎం చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో గత ఐదేళ్లలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉండేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సుమారు 4500 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలియజేశారు. గతంలో కంచికచర్ల జుజ్జూరు రోడ్డు చాలా అధ్వానంగా ఉండేదని ప్రజలు, ప్రయాణికులు వైసీపీ విధానాలతో ఎన్నో ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, రహదారులకు మరమ్మతులను వేగవంతంగా చేస్తున్నామన్నారు. ప్రజల ఆశయాలు నెరవేర్చడానికి అనునిత్యం పని చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక గ్రామ మండల పార్టీ నేతలు పాల్గొన్నారు.

# పార్టీ సభ్యత్వం ప్రతికార్యకర్తకు శ్రీరామరక్ష : కన్నా

రూ.100తో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే అది ప్రతికార్యకర్తకు శ్రీరామరక్షలా కాపాడుతుందని టీడీపీ నేత నియోజకవర్గ యువనేత కన్నా నాగరాజు వ్యాఖ్యానించారు. సోమవారం సత్తెనపల్లి టౌన్‌లోని 18వ వార్డులో స్థానిక టీడీపీ నాయకులతో కలిసి పార్టీ సభ్యత్వంపై అవగహన కల్పించారు. "తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులైన కార్యకర్తలారా! సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. ప్రతి ఒక్కరూ రూ.100తో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే. రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా, కుటుంబ సభ్యులకు విద్యా, ఉద్యోగ, వైద్య సహాయం అందుతుంది. దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన ఘన చరిత్ర మన తెలుగుదేశం పార్టీదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# మన ఊరు - మన తిరువూరు కార్యక్రమంలో కొలికపూడి



తిరువూరు (చైతన్యరథం): మన ఊరు - తిరువూరు కార్యక్రమంలో భాగంగా సోమవారం తిరువూరు పట్టణం 1వ వార్డు రాజుపేట పాత పశువుల సంత దగ్గర నుండి 2వ రోజు ప్రారంభమైన కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు గడపగడపుకు తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి అధికారులకు పలు ఆదేశాలు చేస్తున్నారు. ప్రజా సమస్యలు స్వయంగా తెలుసుకోవడం కోసమే తాను ఈ కార్యక్రమం చేపట్టినట్లు కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీయే కూటమి నేతలు పాల్గొన్నారు.

# దేగల ప్రభాకర్‌ను అభినందించిన భాష్యం ప్రవీణ్



ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్‌ను పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా దేగల ప్రభాకర్ భాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ దేగల ప్రభాకర్‌కి పుష్పగుచ్ఛం అందజేసి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో నూతన పరిశ్రమల ఏర్పాటు, రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిచేవిధంగా కృషి చెయ్యాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆకాంక్షించారు. నూతన పరిశ్రమల ఏర్పాటుకు, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా కృషి చేస్తానని ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కుర్ర అప్పారావు, మేకల బాబురావు, బొక్కిసం శివరామ్, మేళ్ళం సైదయ్య, రామ్ ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రమంతా క్లీన్ అండ్ గ్రీన్ సాధించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం : చీఫ్ విప్ జీవీ

- వినుకొండలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రమంతా క్లీన్ అండ్ గ్రీన్ సాధించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. అందుకోసమే పట్టణాలు, పల్లెల్లో పెద్దఎత్తున సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, వ్యర్థాల నుంచి సంపదసృష్టి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వినుకొండ మార్కాపురం రహదారిలోని 15వ వార్డులో సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. 15వ ఆర్థిక సంఘం నుంచి మంజూరైన రూ.13.71 లక్షలతో సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. భూమిపూజ నిర్వహించి పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు గతంలో చెత్తమీద పన్నువేసిన వైసీపీ చెత్త ప్రభుత్వం వేల టన్నుల చెత్తను ఎక్కడబడితే అక్కడపడేసిందన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి మార్చుతున్నామని. వినుకొండలో ఎక్కడా చెత్త, మురుగు కనిపించడానికి వీల్లేదన్నారు. చెత్త కనిపిస్తే తీసుకెళ్లి సంపద సృష్టించాలని అధికారులకు సూచించారు. వినుకొండ నియోజవర్గంలో ఎస్టీ ప్రాంతాల్లో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం కోసం కూడా ఇటీవలే ముఖ్యమంత్రి రూ.2కోట్ల నిధులు ఇచ్చినట్లు తెలిపారు. పట్టణమంతా పారిశుద్ధ్య పనులు బాగా చేస్తున్నారని మున్సిపల్ కమిషనర్‌ను అభినందించిన జీవీ.... బజార్లను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని ప్రజలకూ విజ్ఞప్తి చేశారు. త్వరలోనే మొత్తం రోడ్లు, సీసీ డ్రెయిన్లు పూర్తి చేస్తామన్నారు. ఎస్సీ కాలనీ గ్రౌండ్‌లో ఒక పార్కు, స్టేడియం, టీటీడీ కళ్యాణ మండపం, షాదీఖానా, ఎస్సీ భవన్ నిర్మించి ఇస్తామన్నారు. వినుకొండలో మొక్కలు పెంచడం, పరిశుభ్రంగా ఉంచడాన్ని ఉద్యమంగా చేపట్టాలని సూచించారు. గ్రామాల్లోనూ పెద్దఎత్తున ఉపా దిహామీ పనులు చేపడుతున్నామన్న జీవీ 17500 కి.మీ. మేర సీసీ రోడ్లు, 10వేల కి.మీ. సీసీ డ్రెయిన్లు నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రాష్ట్రంలో 2030 నాటికి 50% జనాభా పట్టణాలు, నగరాల్లోనే ఉండబోతోందని, అందుకు తగినరీతిలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిని సీఎం చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ విషయంలో సీఎం సూచనల మేరకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మున్సిపల్ శాఖమంత్రి నారాయణ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. పేదరికం లేని సమాజం, తలసరి ఆదాయం పెంపు, ప్రతి ఇంటికో ఉద్యోగం, గ్రామానికో పారిశ్రామికవేత్త, 20 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, మున్సిపల్ ఛైర్మన్ దస్తగిరి, కమిషనర్ సుభాష్ చంద్రబోస్, వార్డు కౌన్సిలర్ పీవీ సురేష్ బాబు, జనసేన ఉమ్మడి జిల్లాల కార్యదర్శి నిశ్శంకర శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు సౌదగర్ జానీబాషా, రియల్ ఎస్టేట్ జానీ, సుభానీ పఠాన్, చికెన్ బాబు, గంధం సుబ్బారావు, అడుసుమిల్లి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- రూ.2.76 కోట్ల విలువైన పనులకు గళ్ళా మాధవి శంకుస్థాపన



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి విశేషంగా కృషి చేస్తున్నారు. అందులో భాగంగా నియోజకవర్గంలోని 18వ డివిజన్‌లో రూ.2.76.50 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... నియోజకవర్గంలో ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, నియోజకవర్గంలో పారిశుధ్య సమస్యలే అధికంగా ఉన్నట్లు గుర్తించామని, రోడ్డు మీదకు మురుగు నీరు చేరి అధ్వానంగా మారుతుందన్నారు. రూ.2.76.50 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పారిశుధ్య మెరుగు కోసం నిన్నే తడి చెత్త, పొడి చెత్త సేకరించే సుమారు 100 పుష్ కార్ట్ బండ్లను గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి కేటాయించామని నగర పరిశుభ్రతకు ప్రజలందరూ సహకరించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. అదేవిదముగా గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్ల నుండి కమిషన్లు తీసుకున్న మాదిరిగా, ఇప్పుడు తమ ప్రభుత్వంలో ఎవరు కూడా కమిషన్లు తీసుకోవటం లేదు కనుక కాంట్రాక్టర్లు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వీటి పనులను, నాణ్యతను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప్పాతల సాంబ, నిమ్మల వెంకట రమణ, సుఖవాసి శ్రీనివాస్, ఆళ్ల హరి, వనమా నరేంద్ర, సానం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి విజయం.. స్థానికులకు శ్రీవారి దర్శనం

- చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కృతజ్ఞతలు
- ఇక నెలలో తొలి మంగళవారం స్థానికులకు అవకాశం
- చెవిరెడ్డి మోసగాడు... వైసీపీ మాటలు నమ్మొద్దు




తిరుపతి (చైతన్యరథం): ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారమే పాలన సాగిస్తోందని ఇందులో భాగంగానే ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఐటీ మంత్రి లోకేష్ శ్రీవారి దర్శనాన్ని స్థానికులకు కేటాయిస్తామని ప్రతి నెలలో తొలి మంగళవారం శ్రీవారి దర్శనం కల్పిస్తామని ఇచ్చిన హామీని డిసెంబర్ నెలలో అమలు చేయడం సంతోషకరమని చంద్రగిరి ఎమ్మెల్యే నాని కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. సోమవారం సాయంత్రం విలేకరులు సమావేశంలో మాట్లాడారు. తొలి మంగళవారం తిరుపతి మహతి ఆడిటోరియం నుంచి టీటీడీ స్థానిక భక్తులకు శ్రీవారి దర్శనానికి టిక్కెట్లు జారీ చేయడంపై ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. టీడీపీ ప్రజల ప్రభుత్వమని కొనియాడారు. చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి ప్రజలను బానిసలుగా చూసారె తప్ప ప్రజల అవసరాలు ఏనాడూ తీర్చ లేదన్నారు. 37 మందికి పైగా కేసులు పెట్టించారన్నారు వైసీపీ నాయకులు చెవిరెడ్డి మాటలు నమ్మి మోసపోకండని సూచించారు. 2014-2019వరకు టీడీపీ ప్రభుత్వం స్థానికులకు శ్రీవారి దర్శనం కల్పించిందన్నారు ఆ తర్వాత 2019-2024లో గత ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు చంద్రగిరికి వచ్చినపుడు అధికారులతో పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించామన్నారు. ఐటీ రంగం, ఎలక్ట్రానిక్స్, రైతు సమస్యలపై చర్చ జరిగిందన్నారు. విలేకరుల సమావేశంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



కొత్త కాలువ, కోడూరుపాడు

# రోడ్డు పనులు ప్రారంభం

- సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి
- నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు రూరల్ (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని 1వ డివిజన్‌లో 4 కోట్ల రూపాయల నిధులతో కొత్త కాలువ - కోడూరుపాడు రోడ్డును ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సోమవారం ప్రారంబించారు. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్, కోడూరు కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వేగవంతంగా పూర్తి నాణ్యత ప్రమాణాలతో పూర్తిచేసి ప్రజలకు అందించడం సంతోషంగా ఉందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. 3వ మైలు నుంచి నారాయణరెడ్డిపేట వరకు దాదాపు 9 కోట్ల రూపాయల నిధులతో రోడ్డు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. రూరల్ నియోజకవర్గంలో 1వ డివిజన్ అతిపెద్ద ది. గత ఎన్నికల్లో తనకు డివిజన్ ప్రజలు ఏకపక్షంగా భారీ మెజారిటీని ఇచ్చారన్నారు. ఈ డివిజన్‌లో అన్నిరకాల సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కుడుముల చిరంజీవి, కార్పొరేటర్లు జానా నాగరాజుగౌడ్, పడిగినేటి రామ్మోహన్ యాదవ్ తెలుగుదేశం పార్టీ నాయకులు జావీద్, రామిరెడ్డి రమేష్ రెడ్డి, తంబి శ్రీనివాసులు, రాచూరి జానకిరామయ్య, షేక్ జబ్బార్, దాట్ల చక్రవర్దన్ రెడ్డి, ఒట్టూరు సురేంద్ర యాదవ్, యనమల శేషు, ముచ్చకాయల వేణు యాదవ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### రేషన్ పంపిణీలో సమస్యలు రానివొద్దు

రాయచోట ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా అందించే నిత్యావసర సరుకులు ప్రజలకు సక్రమంగా సరఫరా చేయాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశించారు.సోమవారం రాయచోటి మండల పరిధిలోని మాధవరం కస్బాలో నూతన రేషన్ షాప్‌ను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం నాణ్యమైన సరుకులు పంపిణీ చేస్తోందని, రేషన్ షాప్ డీలర్లు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో సరఫరా చేయాలన్నారు. రేషన్ పంపిణీలో ప్రజల నుండి ఎటువంటి సమస్యలు తలెత్తినా డీలర్లపై చర్యలు తీసుకుంటామన్నారు.

# మాది ఫ్రెండ్లీ ప్రభుత్వం

- మండల స్థాయి అధికారులు బాధ్యతగా
- ప్రజా సమస్యలు పరిష్కరించాలి
- జిల్లాలో అధికంగా రెవిన్యూ సమస్యలు
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లె, (చైతన్యరథం): మండల స్థాయి అధికారులు తమ వంతు బాధ్యతగా ప్రజా సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం లక్కిరెడ్డిపల్లి ఎంపీడీవో కార్యాలయ సభాభవనంలో మంత్రి ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు పూర్తయినప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారానికి నోచుకోలేదన్నారు.మండల స్థాయి అధికారులు ముఖ్యంగా తహసిల్దార్లు, వీఆర్వోలు ప్రతిరోజూ ఒక గ్రామాలలో పర్యటించి రోజుకు నాలుగైదు సమస్యలు తప్పక పరిష్కరించాలన్నారు. దీనివల్ల చాలా వరకు ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఇది ఫ్రెండ్లీ ప్రభుత్వమని అధికారులకు ఈ ప్రభుత్వంలో ఎలాంటి సమస్యలు తలెత్తవన్నారు. అధికారులకు ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లాలోని ప్రతి మండలం నుంచి ప్రగతి నివేదికలు కలెక్టర్‌కు అక్కడి నుండి ప్రభుత్వానికి వెళతాయన్నారు. మండలాధికారులు తమ ప్రోగ్రెస్ పెంచుకునేందుకు తమ విధులు జాగ్రత్తగా నిర్వహించాలన్నారుగత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తిరిగి అలాంటి సమస్యలు పునరావృతం కాకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గడచిన 5 నెలల కాలం నుంచి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నప్పటికీ అందులో అధికంగా 90 శాతం భూ సమస్యలు వస్తున్నాయన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలంటే మండల స్థాయి అధికారులు రెవెన్యూ రికార్డులు పగడ్బందీగా నిర్వహించాలన్నారు.ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలన్నీ ప్రాధాన్యత క్రమంలో అమలు చేస్తూ ముందుకు వెళుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ వంద శాతం అందుతున్నాయని రాబోయే రోజులలో మరింత సమర్థవంతంగా ప్రభుత్వ పథకాలు పేదల ముంగిటకు చేర్చడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లక్కిరెడ్డిపల్లె మండలంలోని గ్రామాల వారీగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని మంత్రి సంబంధిత అధికారులకు అర్జీలు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో రెడ్డన్న, హౌసింగ్ పీడీ శివయ్య, వివిధ శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దర్శిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల

- ఐటీ మంత్రి నారా లోకేష్ గ్రీన్ సిగ్నల్
- తమ విన్నపాన్ని మన్నించినందుకు డాక్టర్ గొట్టిపాటి కృతజ్ఞతలు



దర్శి, చైతన్యరథం: నియోజకవర్గ కేంద్రమైన దర్శి పట్టణంలో డిగ్రీ కళాశాల అవసరం ఎంతైనా ఉందని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను కోరారు. ఉండవల్లిలో సోమవారం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యువనేత డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ నిర్మాణం, సభ్యత్వ నమోదు పలు అంశాలపై లోకేష్‌తో చర్చించారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం డిగ్రీ కాలేజీ నిర్మాణాన్ని చేపట్టాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కురిచేడు రోడ్‌లో డిగ్రీ కాలేజీకి అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని కూడా ఆరు ఎకరాలు కేటాయించా మని తెలియజేశారు. గత వైసీపీ ప్రభుత్వం డిగ్రీ కాలేజీ నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. వెనుకబడిన ప్రాంతం ఐదు మండలాలలో జూనియర్ కాలేజీలతో ఉన్న ఈ ప్రాంతానికి డిగ్రీ కళాశాల లేక పోవడం వల్ల ఒంగోలు ఇతర ప్రాంతాలకు విద్యార్థులు వెళ్లాల్సిన పరిస్థితులు ఉన్నా యని గొట్టిపాటి లక్ష్మీ వివరించారు. దీనిపై ఐటీ శాఖ మాత్యులు లోకేష్ సానుకూ లంగా స్పందించి వెంటనే అంచనాలు రూపొందించి పంపించాలని, త్వరలో దర్శి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం డిగ్రీ కాలేజీ కల నెరవేరుస్తానని హామీ ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని డాక్టర్ లక్ష్మి వివరించారు. అన్న కాంటీన్ నిర్మాణం, కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం, టీటీడీ కల్యాణ మండపం నిర్మాణం, రోడ్ల నిర్మాణాలు ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు, గురుకుల ప్రాథమిక పాఠశాలలో అవసరమైన వసతులు వంటి వాటిపై సుదీర్ఘంగా చర్చించి ప్రభుత్వపరంగా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ అటు పార్టీ కార్యక్రమాల పరంగా సభ్యత్వ నమోదు లోను ప్రభుత్వ పథకాల అమలు పనితీరుపై దర్శి ఇన్చార్జ్‌గా డాక్టర్ లక్ష్మీ చేస్తున్న కృషిని అభినందించారు.అదే విధంగా నియోజకవర్గంలో టీడీపీ కార్యాలయం నిర్మాణానికి స్థలం కేటా యించాలని నిర్మాణ బాధ్యత నేను తీసు కుంటామని గొట్టిపాటి లక్ష్మి లోకేష్ దృష్టికి తీసుకువెళ్లగా జిల్లా స్థాయిలో ముందు కార్యాలయాలు ఏర్పాటు చేశాక నియో జకవర్గం స్థాయిలో కార్యాలయాల ఏర్పాటుకు చర్యలు తీసుకుందామని లోకేష్ తెలిపారు.

# పథకాలకు డాక్యుమెంట్లు సిద్ధం చేసుకోండి

- గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్



గూడూరు (చైతన్యరథం): పట్టణం పరిధిలోని సచివాలయం సిబ్బందితో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వం ప్రజలకు అందించే పథకాలకు కావలసిన డాకుమెంట్స్‌ను త్వరగా అందించాలని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, పట్టణం అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, బిల్లు చెంచురామయ్య, ఇశ్రాయేలు కుమార్, అబ్దుల్ రహీమ్, పట్టాభి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలి

1వ పట్టణం నుండి 2వ పట్టణానికి వెళ్లే వాహనాల ద్వారా అండర్ బ్రిడ్జి సమీపంలో ప్రజలు ఎక్కువగా ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే పోలీసు అధికారులను ఆదేశించారు. అండర్ బ్రిడ్జి రద్దీని పర్యవేక్షించి ట్రాఫిక్ సమస్యలు లేకుండా వాహనాలను మళ్ళించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

# త్వరలోనే కోనాపురం పంప్ హౌస్ పనులు ప్రారంభిస్తాం

◆ఆర్థిక శాఖ మంత్రి

పయ్యావుల కేశవ్ స్పష్టీకరణ





అనంతపురం (చైతన్యరథం): త్వరలోనే టెండర్లను పిలిచి పంపు హౌస్ పనులన్నింటినీ మొదలుపెడతామని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. సోమవారం బెలుగుప్ప మండలం కోనాపురం గ్రామం దగ్గర ఉన్న పంపు హౌస్‌ను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం అధికారులతో మంత్రి పయ్యావుల కేశవ్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ హంద్రీ-నీవా 11వ పంప్ హౌస్ పనులు దాదాపు 5 సంవత్సరాలుగా ఆగిపోయాయన్నారు. గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు 2014-19 మధ్య కోనాపురం గ్రామం దగ్గర ఉన్న పంపు హౌస్‌ను, పంపులను ఏర్పాటు చేయడం, విద్యుత్ పనులు సిద్ధంగా పెట్టడం, ఇందుకు సంబంధించి భూసేకరణ కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు. అయితే గత ఐదేళ్లలో ఒక్క మీటర్ కరెంటు లైన్, పైప్‌లైన్ వేయలేదన్నారు. దీంతో పంప్ హౌస్‌లో చాలా సమస్యలు వచ్చాయని అన్నారు. విద్యుత్ శాఖ, హంద్రీనీవా, భూ సేకరణకు సంబంధించిన రెవెన్యూ శాఖ, తదితర అన్ని శాఖలతో కలిసికట్టుగా సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పంప్ హౌస్‌కు సంబంధించి సబ్ స్టేషన్ కు నిధులు విడుదల చేశామన్నారు. 12 కిలోమీటర్ల విద్యుత్ లైన్ వేయాలని, ఒక సబ్ స్టేషన్ కట్టాలని, సబ్ స్టేషన్‌లో 5 కేవీ ఎంవిఏ ట్రాన్స్‌ఫార్మర్ కావాలంటే మార్కెట్లో ఆరు నెలలు పడుతుందని, ఇప్పటినుంచి మొదలు పెడితే ట్రాన్స్‌ఫార్మర్ కూడా వేగంగా వచ్చే పరిస్థితి లేదన్నారు. మూడున్నర కిలోమీటర్లు స్టీల్ పైపులు వేయాలని, ఇవన్నీ సమయం ఎక్కడికక్కడ ఆదా చేయడం కోసం చూస్తున్నామని తెలిపారు. ఇందులో ఏ ఒక్కటి ఆగిపోయినా పని జరగదని, ఆ పనులన్నిటినీ చేయడానికి కాంట్రాక్టర్లను సమావేశానికి పిలిచామని, వారికున్న సమస్యలను కూడా తొలగించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. సమస్యలను పరిష్కారం చేసి ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. అధికారులంతా వారి వారి శాఖల పరిధిలో ఉన్న సమస్యలపై అవగాహనకు వచ్చారని, త్వరలోనే టెండర్లను పిలిచి ఈ పనులన్నింటినీ మొదలు పెడతామని తెలిపారు. ఈ సమావేశంలో ఆయా శాఖల అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లు, పాల్గొన్నారు.

### అపార్ నమోదులో సమస్యలను పరిష్కరించాలి:మంత్రి పయ్యావుల కేశవ్

అపార్ నమోదులో ఎదురవుతున్న సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. సోమవారం బెలుగుప్ప మండలం కోనాపురం నుంచి గోళ్ల గ్రామం మధ్యలో పొలాలలో పని చేస్తున్న కూలీలతో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడారు. ఈ సందర్భంగా పొలాలలోకి వెళ్లి కూలీల సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. మీకు ఎంత కూలి వస్తుంది ఎక్కడ నుంచి వస్తున్నారు అంటూ పలు వివరాలను ఆరా తీశారు. విద్యార్థుల అపార్ అప్డేషన్‌కు సంబంధించి ఆధార్ జనరేషన్‌లో నోటరీ అడుగుతున్నారని, ఇందుకు 800 వరకు వరకు ఖర్చు అవుతుందని, చాలా ఇబ్బందులు పడుతున్నామని కూలీలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబులతో మంత్రి ఫోన్‌లో మాట్లాడారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ బెలుగుప్ప నుంచి కళ్యాణదుర్గం వెళ్లి రావడానికి, చార్జీలు, ఫీజులు, నోటరీ చేయించేందుకు ఆధార్ సర్వీస్ సెంటర్‌లో డబ్బులు చెల్లించేందుకు, ఖర్చులు దాదాపు రెండు నుండి మూడు వేల రూపాయల వరకు అవుతోందని తెలిపారు. 30, 35 శాతం విద్యార్థులు పేరు మార్పు, పుట్టినతేదీ తదితర వివరాల మార్పు చేసుకోవాల్సి ఉందని, అందుకు నోటరైజ్ అఫిడవిట్ అడుగుతున్నారని, నేను దారిలో పోతూ పొలంలోకి వెళ్లి విజిట్ చేస్తే కూలీలు చెప్పిన బాధలు ఇవి అని తెలిపారు. ఈ సమస్యకు వెంటనే పరిష్కారం చూపించాలన్నారు. ఆధార్ సెంటర్‌లతో మాట్లాడుకుని స్థానికంగా సమస్యకు పరిష్కారం చేయాలని, డివిజన్లో ఎలాంటి సమస్యలు రానీయకుండా చూసుకోవాలన్నారు. సచివాలయానికి మార్చగలిగితే సగం బరువు తగ్గిపోతుందని, అపార్ సమస్యకు రెండు రోజుల్లోపు త్వరితగతిన పరిష్కారం చూపించాలని ఆదేశించారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

◆మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు స్పష్టీకరణ



మడకశిర (చైతర్యరథం): ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అన్నారు. గుడిబండ మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో అధికారులతో కలిసి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో మండలాలకు సంబంధించిన వివిధ సమస్యలపై జోరు వానలో కూడా ఎమ్మెల్యే వినతిపత్రాలను స్వీకరించారు. పింఛను మంజూరు చేయాలని, కొత్త ఇల్లు మంజూరు, ఇళ్ల బిల్లులు అందించాలని, తాగునీరు, సాగునీరు, వన్ బి, అడంగల్, ఈ పాసు పుస్తకం, విద్యుత్ సమస్య తదితర సమస్యలకు సంబంధించిన వినతులు అధికంగా వచ్చినట్లు తెలిపారు.

ప్రజలు అందించిన సమస్యలను పరిశీలించి దశలవారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, గుండమల తిప్పేస్వామి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల ప్రభుత్వ అన్ని శాఖల అధికారులు, మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, జిల్లా లింగాయత్ అధ్యక్షులు దుర్గేష్, క్లస్టర్ ఇంచార్జిలు లక్ష్మీ నరసప్ప, బీమ్ రాజ్, కార్యదర్శి ప్రకాష్, లాయర్ శివకుమార్ , ప్రజా ప్రతినిధులు ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

హంద్రీ-నీవా ఇంజనీర్లతో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు భేటీ

హంద్రీనీవా ఇంజనీర్లతో మడకశిర ఆర్ అండ్ బి వసతి గృహంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి సమావేశమయ్యారు. గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి మడకశిరకు హంద్రీనీవా బ్రాంచ్ కెనాల్ ద్వారా త్వరగతిన సాగునీరు అందించాలని అధికారులకు సూచించారు. బ్రాంచ్ కెనాల్‌ను పటిష్టం చేసి కంపచెట్లను తొలగించి మడకశిర నియోజకవర్గంలో చెరువుల నీరు నింపే కార్యక్రమం చేపట్టాలని ఇంజనీర్లతో చర్చించారు.

గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మడకశిర వరకు కృష్ణ జలాలు తీసుకువచ్చినట్లు తెలిపారు. కానీ 2019 ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదు సంవత్సరాలలో హంద్రీనీవా కాలువలో ఉన్న మట్టిని కానీ కంపచెట్లను కానీ తొలగించ లేదన్నారు. నియోజకవర్గంలోని చెరువులకు నీరు నింపలేక కాలయాపన చేశారని విమర్శించారు. 2019 ఎన్నికల ప్రచారంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పలమనేరు తిప్పేస్వామి నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీళ్లు నింపుతాం తరువాతే ఎన్నికల్లో ఓట్లు అడుగుతామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది కానీ ఏ ఒక్క చెరువుకి నీరు నింపే ప్రయత్నం చేయలేదన్నారు. మడకశిర నియోజకవర్గంలో చివరి ప్రాంతమైన అమరాపురం, ఆగళి చెరువులకు కృష్ణ జలాలు చేరేలా పనులు వేగవంతం చేసి నియోజకవర్గంలోని అన్ని చెరువులకు సాగునీరు నింపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూరి, హంద్రీనీవా ఇంజినీర్లు, మండల కన్వీనర్లు నాయకులు పాల్గొన్నారు.



# ఉనికిని చాటుకునేందుకు చౌకబారు విమర్శలు

◆వైసీపీ నాయకుల తీరుపై టీడీపీ నేతల ధ్వజం

కళ్యాణదుర్గం (చైతన్యరథం): వైసీపీ నాయకులు తమ ఉనికిని చాటుకునేందుకు ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలపై చౌకబారు విమర్శలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు ధ్వజమెత్తారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి అమిలినేని లక్ష్మీనారాయణ, మండలం పార్టీ అధ్యక్షులు టీఆర్ తిప్పేస్వామి, ధనుంజయ, సీనియర్ నాయకుడు గాజుల శ్రీరాములు, మాజీ జడ్పీటీసీ కొల్లాపూరప్ప, జిల్లా అధికార ప్రతినిధి రామరాజు, టీడీపీ నాయకులు సోమవారం ప్రజావేదిక వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ, వైసీపీ నాయకులు కళ్ళు ఉండి గుడ్డివాళ్ళలా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే కళ్యాణదుర్గం నియోజకవర్గంలో దాదాపు 70 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. మీ ప్రభుత్వంలో నియోజకవర్గంలో ఒక్క రోడ్డు వేయలేదు.. పేరూరు, కంబదూరు రోడ్డు మంజూరైతే మీరు కమీషన్ల కోసం రోడ్డు ఆపారని మండిపడ్డారు. ఇప్పుడు ఎమ్మెల్యే అదే రోడ్డుకు భూమి పూజ చేశారని అన్నారు. ఇక ఐదుకల్లు రోడ్డు పనులు జరుగుతున్నాయని, మీకు కళ్ళు ఉంటే చూడండి.. తప్పకుండ రెండున్నరేళ్లలో బీటీపీ పూర్తి చేసి మీ చేతనే చెంపలు వేసుకునేలా చేస్తామన్నారు ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యేపై విమర్శించిన తలారి రంగయ్య ఐదేళ్లు ఎంపీగా, మంత్రిగా ఉషశ్రీ ఉండి మీరు ఏమి చేశారని నిలదీశారు. మీ ఐదేళ్ల పాలనలో 20 శాతం పరిహారం ఇవ్వలేదు.. ఎన్నికల ముందు చెప్పిన హామీలైన పింఛన్లు పెంపు, ఉచిత సిలిండర్లు, ల్యాండ్ టైట్లిలింగ్ యాక్ట్ రద్దు, విద్యుత్ చార్జీల భారానికి కారణం మీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, మీ జగన్మోహన్ అవినీతి అమెరికాకు పాకిందని విమర్శించారు.

టీడీపీ ప్రభుత్వంలోనే దాదాపు 30 శాతం పనులు పూర్తి చేసాం.. మీరు ఐదేళ్లు ఎందుకు పట్టించుకోలేదని నిలదీశారు. రెండున్నరేళ్ళల్లో బీటీపీ పనులు పూర్తి చేసి నీరు అందిస్తే మీరు రాజకీయల నుంచి శాశ్వతంగా తప్పుకుంటారా అంటూ తలారి రంగయ్యకు సవాలు విసిరారు.

వైసీపీ నాయకుల ఉనికిని చాటుకోవడానికే మా ముఖ్యమంత్రి, మా ఎమ్మెల్యేలపై విమర్శలు చేస్తున్నారు తప్ప మరేది లేదన్నారు. జనం ఛీకొట్టినా పట్టించుకోకుండా అభివృద్ధి చేస్తున్న వారిపై బురద జల్లడం దారుణమన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేశారో వైసీపీ నాయకులు చెప్పగలరా అని వారు నిలదీశారు. తలారి రంగయ్య కేవలం వైసీపీ ఇంచార్జ్ పదవి మారుస్తున్నారు అన్న సంకేతాలతో ఇలాంటి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో డీఎస్సీపై సంతకం చేసిన వెంటనే కళ్యాణదుర్గం ఎమ్మెల్యే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఉచిత డీఎస్సీ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసిన ఘనత మా ఎమ్మెల్యేది అని గుర్తుంచుకోవాలన్నారు.మీరు తప్పుడు మాటలు చెప్పినా ప్రజలు వినే పరిస్థితిలో లేరన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

◆ఆదేశించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

కడప (చైతన్యరథం): ఫెంగాల్ తుఫాన్ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. ఫెంగాల్ తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో పరిస్థితులపై సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి జిల్లా స్థాయి, క్షేత్ర స్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పంట నష్టం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మండలాల వారీగా చెరువుల కట్టలు, కాలువ కట్టల పరిరక్షణపై దృష్టి పెట్టాలని, వాగులు వంకలు కాలువల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు మొదలు నియోజకవర్గ, మండల, సచివాలయ, గ్రామ స్థాయి వరకు ప్రతి అధికారి సిబ్బంది వారి వారి ప్రధాన కార్య స్థానాలలో అందు బాటులో ఉండాలని ఆదేశించారు. ముందస్తుగా అందుబాటులో ఉన్న పాఠశాలలు, కళాశాలలను పునరావాస కేంద్రాలుగా ఉపయోగించేందుకు ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట.. కడప ఆర్డీఓ జాన్ ఇర్విన్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి నాగేశ్వరరావు, జిల్లా ఉద్యాన శాఖాధికారి సుభాషిణి, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.